

మత్స్యకారుల వివాదంతో నాకు సంబంధం లేదు.. అసత్య ప్రచారాలు చేస్తే సహించను


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక





'జీవన్‌రెడ్డి పునరాలోచన చేస్తారని అనుకుంటున్నా'


ప్రచురణ : కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 24 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08 శనివారం 21-03-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## శంషాబాద్ విమానాశ్రయానికి అంతర్జాతీయ పురస్కారం

విమానాశ్రయానికి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించడం ఇది ఐదోసారి కావడం విశేషం

లండన్‌లో జరిగిన ప్యాసింజర్ టెర్మినల్ ఎక్స్‌పో 2026 కార్యక్రమంలో ఈ అవార్డును అధికారికంగా ప్రకటన

భారత్, దక్షిణాసియాలో 'రెండో ఉత్తమ ప్రాంతీయ విమానాశ్రయం'గా, 'మూడో ఉత్తమ విమానాశ్రయం'గా నిలిచింది.




హైదరాబాద్: హైదరాబాద్‌లోని శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఆర్‌జీఐఏ) మరోసారి అంతర్జాతీయ స్థాయిలో తన ప్రత్యేకతను చాటుకుంది. ప్రఖ్యాత స్కైట్రాక్స్ సంస్థ నుంచి 'బెస్ట్ ఎయిర్‌పోర్ట్ స్టాఫ్ ఇన్ ఇండియా & సౌత్ ఏషియా 2026' (భారత్, దక్షిణాసియాలో ఉత్తమ విమానాశ్రయ సిబ్బంది) మిగతా.. 2లో

## అమెరికాకు షాక్?.. ఇరాన్ దాడిలో దెబ్బతిన్న ఎఫ్-35 జెట్.. తీవ్ర ఉద్రిక్తత



పశ్చిమాసియా యుద్ధ క్షేత్రంలో ఉద్రిక్తతలు ఒక్కసారిగా తీవ్రస్థాయికి

ఇరాన్ దళాలు జరిపిన కాల్పుల్లోనే విమానం దెబ్బతిన్నట్లు అనుమానాలు

యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు 10 రీపర్ డ్రోన్లతో సహా 16 అమెరికా విమానాలు

## కూటమి ప్రభుత్వం రాష్ట్ర యువతకు తీపి కబురు

నిర్దేశిత సమయంలోనే ఈ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని స్పష్టం

ఉగాది నాడు మా కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది: పవన్ కల్యాణ్

రాష్ట్రంలో 10,060 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్‌ను విడుదల

ఈ ఏడాది విడుదల చేసే నోటిఫికేషన్ల ద్వారా గ్రూప్ 1, గ్రూప్ 2, ఇంజనీరింగ్, టీచింగ్, యూనిఫాం సర్వీసెస్ వంటి పలు విభాగాల్లో పోస్టులను భర్తీ



అమరావతి: ఉగాది పర్వదినాన తమ కూటమి ప్రభుత్వం రాష్ట్ర యువతకు తీపి కబురు చెప్పిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. రాష్ట్రంలో 10,060 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసినట్లు ఆయన మిగతా.. 2లో

## రూ. 3,24,234 కోట్లతో తెలంగాణ 2026-27 వార్షిక బడ్జెట్...

రెవెన్యూ వ్యయం - రూ.2,34,406 కోట్లు



మూలధన వ్యయం - రూ.47,267 కోట్లు

ద్రవ్యలోటు - రూ.58,458 కోట్లు

తలసరి ఆదాయం రూ.4,18,931 కోట్లు

రైతు సంక్షేమం - రూ.23,179 కోట్లు

ఎస్సీ సంక్షేమం - రూ.11,784 కోట్లు

హైదరాబాద్: 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర వార్షిక బడ్జెట్ ను డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క మిగతా.. 2లో

## చట్టాన్ని పక్కనపెట్టారా?.. అమెరికా బంగారు నాణెంపై ట్రంప్ చిత్రం!



- దేశ 250వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని విడుదల చేయనున్న 24 క్యారెట్ల బంగారు నాణెంపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముఖచిత్రం



## ఏపీకి వర్ష సూచన.. దక్షిణ కోస్తాలో వడగళ్ల వాన హెచ్చరిక!

- పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది
- వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి
- దక్షిణ కోస్తాలో అక్కడక్కడా వడగళ్ల వాన పడే సూచనలు ఉన్నాయి
- ఉత్తర కోస్తాంధ్ర, యానాంలోనూ చాలాచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడతాయి

# 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీ నెరవేరుస్తాం

### మన సంస్కృతికి విదేశాల్లో తెలుగువారే బ్రాండ్ అంబాసిడర్లు

- ★ ఏపీపీఎస్సీ ద్వారా 10,060 ఉద్యోగాలు భర్తీచేసేందుకు ఈసారి జాబ్ క్యాలెండర్ విడుదల
- ★ మే 15 నుంచి అక్టోబరు వరకు వివిధ నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగాలు భర్తీచేస్తాం
- ★ 2047 నాటికి తెలుగుజాతిని అగ్రస్థానంలో నిలిపేలా సంకల్పం తీసుకుని ముందడుగు వేద్దాం
- ★ 38 మందికి కళారత్న, 112 మందికి ఉగాది పురస్కారాల ప్రదానం



అమరావతి: ఏటా ఉగాది రోజున జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఏపీపీఎస్సీ ద్వారా 10,060 ఉద్యోగాలు భర్తీచేసేందుకు ఈసారి జాబ్ క్యాలెండర్ విడుదల చేసినట్లు ఆయన ప్రకటించారు. మే 15 నుంచి అక్టోబరు వరకు వివిధ నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగాలు భర్తీచేస్తామని వివరించారు. 20 లక్షల ఉద్యోగాల కల్పన మిగతా.. 2లో

## గ్యాస్ ధరలపై భారీ ఎఫెక్ట్..

ఘర్షణలు ఇలాగే కొనసాగితే చమురు 180 డాలర్లకు: సౌదీ

ఫిబ్రవరి 28న ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా మధ్య యుద్ధం

యుద్ధానికి ముందు బ్రెంట్ క్రూడ్ ఒక బ్యారెల్‌కు 70 డాలర్లుగా ఉంది

ఇరాన్ ఇక యురేనియం శుద్ధి చేయలేదు: నెతన్యాహు




ఢిల్లీ: పశ్చిమాసియా ఘర్షణల్లో ఇంధన క్షేత్రాలు టార్గెట్ అవుతున్నాయి. హర్మూజ్ జలసంధి లో అంతరాయాలతో ఇప్పటికే నెలకొన్న చమురు భయాలకు ఈ దాడులు ఆజ్యం పోస్తున్నాయి. జలసంధిలో నౌకల రాకపోకలను మిగతా.. 2లో

## కువైట్‌లోని కీలక రిఫైనరీపై ఇరాన్ డ్రోన్ దాడి

గల్ఫ్ దేశాల్లోని కీలక చమురు సదుపాయాలపై ఇరాన్ దాడులు ఉద్ధృతం



ఖతార్‌లోని రస్ లఫాన్ గ్యాస్ క్షేత్రం, సౌదీ అరేబియాలోని అరామ్‌కో చమురుక్షేత్రంపై ఇరాన్ దాడులు

ఈ రిఫైనరీ నిత్యం 7,30,000 బ్యారెళ్ల చమురును శుద్ధి

# ఆరు గ్యారెంటీలకు రూ.50,713 కోట్లు..

### తెలంగాణ బడ్జెట్ పార్ట్ - 3

- ఆరు గ్యారెంటీలకు రూ. 50,713 కోట్లు
- సంక్షేమం, అభివృద్ధికి రూ. 1,45,592 కోట్లు
- ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ద్వారా ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల కవరేజ్
- జూన్ 2 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు
- 2026-27 ఏడాది పాలిటెక్నిక్ కాలేజీల్లో కొత్తగా 15 కోర్సులు
- చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీకి రూ. 400 కోట్లు



హైదరాబాద్: 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర బడ్జెట్ ను తెలంగాణ డిప్యూటీ స్పీకర్, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రూ 3,24,234 కోట్లతో బడ్జెట్ ను ఆయన ప్రవేశపెట్టారు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం మిగతా.. 2లో



## శాంతిభద్రతలకు భారీగా బడ్జెట్ కేటాయింపు..

- అంబేద్కర్ అడుగుజాడల్లోనే తమ ప్రభుత్వం పాలన సాగిస్తోంది
- వెనుకబడిన, పేద వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, వారికి అన్ని విధాలా అండగా ఉంటాం
- శాంతి భద్రతలకు - రూ.11,907 కోట్లు
- రోడ్లు భవనాల శాఖకు - రూ.6,416 కోట్లు
- రీజనల్ రింగ్ రోడ్డుకు - రూ1,525 కోట్లు
- హ్యామ్ రోడ్లకు - రూ.3,053 కోట్లు
- గోదావరి పుష్కరాలకు - రూ.500 కోట్లు

## ఇది నిరుద్యోగులను వంచించడమే.. చంద్రబాబుది పచ్చి మోసం




- ప్రభుత్వం ప్రకటించిన పోస్టుల సంఖ్య "ఖాళీలు బారెడు.. నోటిఫికేషన్లు చారెడు" అన్నట్లుగా ఉంది
- రెండేళ్లుగా నిరుద్యోగులను ఊరించి చివరకు ఉసూరుమనిపించారని ఆగ్రహం వ్యక్తం

అమరావతి: ఉగాది పర్వదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మిగతా.. 2లో

## కువైట్‌లోని కీలక రిఫైనరీపై ఇరాన్ డ్రోన్ దాడి

ఢిల్లీ: గల్ఫ్ దేశాల్లోని కీలక చమురు సదుపాయాలపై ఇరాన్ దాడులు ఉధృతం చేసింది. కువైట్‌లో కీలకమైన మినా అల్ అహ్మదీ చమురు శుద్ధి కర్మాగారంపై డ్రోన్ దాడికి పాల్పడింది. ఇటీవల ఖతార్‌లోని రస్ లఫాన్ గ్యాస్ క్షేత్రం, సౌదీ అరేబియాలోని అరామ్‌కో చమురుక్షేత్రంపై ఇరాన్ దాడులు చేసింది. రంజాన్ పండుగ తరుణంలో ఈ దాడి జరిగింది. పశ్చిమాసియాలోని అతిపెద్ద ఆయిల్ రిఫైనరీలలో ఈ మినా అల్ అహ్మదీ కూడా ఒకటి. డ్రోన్ దాడి నేపథ్యంలో రిఫైనరీలో భారీగా మంటలు చెలరేగాయి. అధికారులు వాటిని అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ దాడి నేపథ్యంలో ఎవరైనా గాయపడ్డారా, ఆస్తి నష్టం ఎంత అనే వివరాలు తెలియాల్సి ఉంది. ఈ రిఫైనరీ నిత్యం 7,30,000 బ్యారెళ్ల చమురును శుద్ధి చేస్తుంది. మరోవైపు, దుబాయ్ నగరం పైకి ఇరాన్ భారీ స్థాయిలో డ్రోన్లు ప్రయోగించింది. దుబాయ్ వైమానిక రక్షణ వ్యవస్థలు వాటిని అడ్డుకున్నాయి. ఈ క్రమంలో భారీ పేలుళ్లు వినిపించాయి. తమపై దూసుకొచ్చిన ఒక క్షిపణిని అడ్డుకున్నట్లు బహ్రెయిన్ తెలిపింది. క్షిపణి శకలాలు పడటంతో ఓ గోడౌన్‌లో మంటలు చెలరేగాయి.

### అమెరికాకు షాక్?.. ఇరాన్ దాడిలో
## దెబ్బతిన్న ఎఫ్-35 జెట్.. తీవ్ర ఉద్రిక్తత

ఢిల్లీ: పశ్చిమాసియా యుద్ధ క్షేత్రంలో ఉద్రిక్తతలు ఒక్కసారిగా తీవ్రస్థాయికి చేరాయి. ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన యుద్ధ విమానంగా పేరుగాంచిన అమెరికా 'ఎఫ్-35 లైట్నింగ్ ॥' ఒకటి ప్రమాదం నుంచి త్రుటిలో తప్పించుకుంది. ఇరాన్‌పై సైనిక ఆపరేషన్ ముగించుకుని తిరిగొస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఇరాన్ దళాలు జరిపిన కాల్పుల్లోనే విమానం దెబ్బతిన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో పైలట్ ఆ విమానాన్ని పశ్చిమాసియాలోని అమెరికా సైనిక స్థావరంలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ఒకవేళ ఇది ఇరాన్ పనే అని తేలితే, ఫిబ్రవరిలో యుద్ధం మొదలైన తర్వాత అమెరికా యుద్ధ విమానాన్ని ఇరాన్ నేరుగా లక్ష్యం చేసుకోవడం ఇదే మొదటిసారి అవుతుంది. దాదాపు 100 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 800 కోట్లకు పైగా) విలువైన ఈ విమానం సురక్షితంగా ల్యాండ్ అయిందని, పైలట్ క్షేమంగా ఉన్నారని అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రతినిధి కెప్టెన్ టిమ్ హాకిన్స్ సీఎన్ఎన్‌కు తెలిపారు. ఘటనపై విచారణ ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం.. ఈ యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు 10 రీపర్ డ్రోన్లతో సహా 16 అమెరికా విమానాలు ధ్వంసమయ్యాయి. మరోవైపు, అమెరికా ఈ ఘటనపై తీవ్రంగా స్పందించింది. పెంటగాన్‌లో మాట్లాడిన అమెరికా రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సెత్.. "ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ" విజయవంతంగా సాగుతోందని, యుద్ధంలో గెలుస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. అంతేకాకుండా, ఇరాన్ మునుపెన్నడూ చూడని రీతిలో అతిపెద్ద వైమానిక దాడిని ఎదుర్కోబోతోందని ఆయన హెచ్చరించారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఇరాన్ తన ఎస్-400, 'బావర్-373' గగనతల రక్షణ వ్యవస్థలను యుద్ధ ప్రాతిపదికన మోహరించింది. అమెరికా విమానాన్ని తామే దెబ్బతీశామంటూ ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ సోషల్ మీడియాలో సంబరాలు చేసుకుంటోంది.

## చట్టాన్ని పక్కనపెట్టారా?.. అమెరికా బంగారు నాణెంపై ట్రంప్ చిత్రం!

ఢిల్లీ: అమెరికా చరిత్రలో ఒక అపూర్వ నిర్ణయానికి రంగం సిద్ధమైంది. దేశ 250వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని విడుదల చేయనున్న 24 క్యారెట్ల బంగారు నాణెంపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముఖచిత్రాన్ని ముద్రించనున్నారు. ఈ నాణెం తుది నమూనాకు ఫెడరల్ ఆర్ట్స్ కమిషన్ ఏకగ్రీవంగా ఆమోదముద్ర వేసింది. ఈ కమిషన్‌లో ట్రంప్ ఎంపిక చేసిన మాగా (మేక్ అమెరికా గ్రేట్ అగైన్) మద్దతుదారులే ఉండటం గమనార్హం. ఈ సందర్భంగా యూఎస్ ట్రెజరర్ బ్రాండన్ బీచ్ మాట్లాడుతూ.. "దేశ 250వ వార్షికోత్సవం సమీపిస్తున్న వేళ, మన ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఈ నాణేలను రూపొందిస్తున్నాం. దీనిపై ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముఖచిత్రం కంటే సరైనది మరొకటి ఉండదు" అని పేర్కొన్నారు. త్వరలోనే ఈ "ట్రంప్ నాణేల" ఉత్పత్తిని యూఎస్ మింట్ ప్రారంభించనుంది. అయితే, ఈ చర్య నిబంధనలను, సంప్రదాయాలను పక్కనపెట్టడానికి ట్రంప్ వర్గం చేసిన మరో ప్రయత్నమని అసోసియేటెడ్ ప్రెస్ తన కథనంలో పేర్కొంది. అమెరికా ఫెడరల్ చట్టం ప్రకారం, అధికారంలో ఉన్న లేదా జీవించి ఉన్న ఏ అధ్యక్షుడి చిత్రాన్ని కరెన్సీపై ముద్రించకూడదు. అయినప్పటికీ, ట్రెజరీ సెక్రటరీకి ప్రత్యేక బంగారు నాణేలను జారీ చేసే అధికారం ఉందని యూఎస్ మింట్ తెలిపింది. ఈ డిజైన్‌ను పలు నమూనాల నుంచి స్వయంగా ట్రంప్ ఎంపిక చేసినట్లు అధికారులు ధ్రువీకరించారు. ఈ నాణెం ముందు భాగంలో సూట్, టై ధరించి కఠినమైన ముఖ కవళికలతో ఉన్న ట్రంప్ చిత్రం ఉంటుంది. నాణెంపై "లిబర్టీ", "ఇన్ గాడ్ వి ట్రస్ట్" అనే అక్షరాలతో పాటు 1776-2026 సంవత్సరాలను ముద్రించారు. వెనుకవైపున అమెరికా జాతీయ పక్షి బాల్డ్ ఈగిల్ ఉంటుంది. నాణెం పరిమాణం ఇంకా ఖరారు కానప్పటికీ, ట్రంప్ పెద్ద వస్తువులను ఇష్టపడతారన్న ఉద్దేశంతో, సాధ్యమైనంత పెద్ద పరిమాణంలో దీనిని రూపొందించాలని కొందరు కమిషనర్లు సూచించారు. ఈ నాణేలను చాలా పరిమిత సంఖ్యలో ఉత్పత్తి చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.

## ఏపీకి వర్ష సూచన.. దక్షిణ కోస్తాలో వడగళ్ల వాన హెచ్చరిక!

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఏపీ తీరం, దాని పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని, దీని ప్రభావంతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపింది. ముఖ్యంగా (మార్చి 20) దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లోని పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దక్షిణ కోస్తాలో అక్కడక్కడా వడగళ్ల వాన పడే సూచనలు ఉన్నాయని పేర్కొంది. ఈ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని, కొన్ని సమయాల్లో గాలి వేగం గంటకు 60 కిలోమీటర్లకు చేరవచ్చని అప్రమత్తం చేసింది. ఇక ఉత్తర కోస్తాంధ్ర, యానాంలోనూ చాలాచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడతాయని తెలిపింది. ఈ ప్రాంతంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వివరించింది. ఉపరితల ఆవర్తనంతో పాటు గల్ఫ్ ఆఫ్ మన్నార్ నుంచి తమిళనాడు మీదుగా కర్ణాటక వరకు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో మరో ద్రోణి విస్తరించి ఉండటం కూడా ఈ వర్షాలకు కారణంగా అధికారులు పేర్కొన్నారు. రాబోయే రెండు, మూడు రోజుల పాటు రాష్ట్రంలో ఇదే తరహా వాతావరణం కొనసాగుతుందని, ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉష్ణోగ్రతల్లో మొదటి మూడు రోజులు పెద్దగా మార్పులు ఉండవని, ఆ తర్వాత స్వల్పంగా పెరిగే అవకాశం ఉందని తెలిపారు.

## శాంతిభద్రతలకు భారీగా బడ్జెట్ కేటాయింపు..

హైదరాబాద్: 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 3,24,234 కోట్లతో రాష్ట్ర వార్షిక బడ్జెట్ ను డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. అటు శాసనమండలిలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మల్లు భట్టి మాట్లాడుతూ... అంబేద్కర్ అడుగుజాడల్లోనే తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందని తెలిపారు. వెనుకబడిన, పేద వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, వారికి అన్ని విధాలా అండగా ఉంటామని చెప్పారు. పారిశ్రామిక శిక్షణ పొందుతున్న యువతను ప్రోత్సహించేందుకు... ఐటీఐ, ఏటీసీల్లో చదివే ప్రతి విద్యార్థికి నెలకు రూ. 2 వేల చొప్పున స్కాలర్‌షిప్ అందిస్తామని తెలిపారు. ఇకపై ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరిస్తున్నట్టు వెల్లడించారు.

బడ్జెట్ వివరాలు:

శాంతి భద్రతలకు - రూ.11,907 కోట్లు, రోడ్లు భవనాల శాఖకు - రూ.6,416 కోట్లు, రీజనల్ రింగ్ రోడ్డుకు - రూ1,525 కోట్లు, హ్యామ్ రోడ్లకు - రూ.3,053 కోట్లు, గోదావరి పుష్కరాలకు - రూ.500 కోట్లు, పంచాయతీరాజ్ రోడ్లకు - రూ.2,062 కోట్లు, మూసి రివర్ ఫ్రంట్‌కు - రూ.1,500 కోట్లు, గృహ జ్యోతి (200 యూనిట్లు ఉచిత విద్యుత్)కి - రూ.2,080 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లకు - రూ.5,500 కోట్లు, మహాలక్ష్మికి - రూ.4,305 కోట్లు, పర్యాటక శాఖకు - రూ.1,224 కోట్లు, రైతు భరోసాకు - రూ.18,000 కోట్లు, చేయూతకు - రూ.14,861 కోట్లు, పవర్ సబ్సిడీకి - రూ.14,000 కోట్లు, బియ్యం సబ్సిడీకి - రూ.3,000 కోట్లు, సన్న వడ్ల బోనస్‌కు - రూ.3,500 కోట్లు, పంటల బీమా పథకానికి - రూ.1,886 కోట్లు, కల్యాణలక్ష్మి / షాది ముబారక్ కు - రూ.3,683 కోట్లు, విద్యార్థుల డైట్ ఛార్జీలకు - రూ.2,170 కోట్లు, రాజీవ్ యువ వికాసానికి - రూ.5,800 కోట్లు, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్‌కి - రూ.5,000 కోట్లు, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి - రూ.4,000 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీకి - రూ.1,143 కోట్లు, రాజీవ్ యువ వికాసానికి - రూ.5,800 కోట్లు, మహాలక్ష్మి పథకం కింద రూ+ గ్యాస్ సబ్సిడీకి - రూ.723 కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు - రూ.600 కోట్లు, స్కాలర్‌షిప్‌లకు - రూ.4,343 కోట్లు, తప్పనిసరి కార్యాలయ ఖర్చులకు - రూ.2,323 కోట్లు, ఎస్సీ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు - రూ.1,500 కోట్లు, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్‌కి - రూ.5,000 కోట్లు, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాకు పథకానికి - రూ.4,000 కోట్లు, ఉస్మానియా యూనివర్సిటీకి - రూ.1000 కోట్లు.

## శంషాబాద్ విమానాశ్రయానికి అంతర్జాతీయ పురస్కారం

మొదటి పేజి తరువాయి

2026' (భారత్, దక్షిణాసియాలో ఉత్తమ విమానాశ్రయ సిబ్బంది) అవార్డును గెలుచుకుంది. ఈ విమానాశ్రయానికి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించడం ఇది ఐదోసారి కావడం విశేషం. లండన్‌లో జరిగిన ప్యాసింజర్ టెర్మినల్ ఎక్స్‌పో 2026 కార్యక్రమంలో ఈ అవార్డును అధికారికంగా ప్రకటించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రయాణికుల నుంచి సేకరించిన అభిప్రాయాల ఆధారంగా విమానాశ్రయ సిబ్బంది స్నేహపూర్వక వైఖరి, సేవల నాణ్యతను అంచనా వేసి స్కైట్రాక్స్ ఈ పురస్కారాలను అందిస్తుంది. చెక్-ఇన్, సెక్యూరిటీ, ఇమ్మిగ్రేషన్, బోర్డింగ్ వంటి అన్ని విభాగాల్లో సిబ్బంది పనితీరును దీనికోసం పరిగణనలోకి తీసుకుంటారు. ఈ అవార్డుతో పాటు శంషాబాద్ విమానాశ్రయం మరికొన్ని ఘనతలను కూడా సాధించింది. భారత్, దక్షిణాసియాలో 'రెండో ఉత్తమ ప్రాంతీయ విమానాశ్రయం'గా, 'మూడో ఉత్తమ విమానాశ్రయం'గా నిలిచింది.

# ఆరు గ్యారెంటీలకు రూ.50,713 కోట్లు..

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా మల్లు భట్టి తెలిపారు.

బడ్జెట్ వివరాలు:

ఆరు గ్యారెంటీలకు రూ. 50,713 కోట్లు, సంక్షేమం, అభివృద్ధికి రూ. 1,45,592 కోట్లు, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ద్వారా ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల కవరేజ్, జూన్ 2 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు, 2026-27 ఏడాది పాలిటెక్నిక్ కాలేజీల్లో కొత్తగా 15 కోర్సులు, చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీకి రూ. 400 కోట్లు , దివ్యాంగ విద్యార్థులకు రెట్రో ఫిట్టెడ్ మోటరైజ్డ్ వాహనాల పంపిణీ, వెల్ఫేర్ స్కూల్స్‌లో వసతుల కల్పనకు రూ. 100 కోట్లు, 57 పాలిటెక్నిక్ కాలేజీలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్‌గా అప్‌గ్రేడేషన్, విద్యాశాఖ పరిధిలోకి స్కిల్ యూనివర్సిటీ, విదేశాల్లో యువతకు ఉపాధి అవకాశాల కోసం కొత్తగా సీఎం ఓవర్సీస్ ఎంప్లాయ్‌మెంట్ కార్యక్రమం, భూ భారతి చట్టం - 2025 అమలు, ఏఐ ఆధారిత 'భూ మిత్ర' చాట్‌బాట్ ప్రవేశపెట్టడం, డ్వాక్రా మహిళలకు రూ. 2,500 కోట్ల వడ్డీ లేని రుణాలు , ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ పెట్టే వారి రుణ వడ్డీ కోసం రూ.350 కోట్లు, ఆలయాల అభివృద్ధికి రూ. 440 కోట్లు, హెచ్ఎండీఏ అభివృద్ధికి రూ. 500 కోట్లు, మిషన్ భగీరథ అర్బన్ కు రూ. 500 కోట్లు, క్యూర్ ఏరియా అభివృద్ధికి రూ. 2,654 కోట్లు, పెట్రోల్, డీజిల్ ఆటోలు ప్రభుత్వ ఖర్చుతో ఈవీలుగా మార్పు, కొత్తగా 17 మెడికల్ కాలేజీల నిర్మాణం, షెడ్యూల్ తెగలకు 100 శాతం సబ్సిడీతో సోలార్ పంపుసెట్లు.

## 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీ నెరవేరుస్తాం

మొదటి పేజి తరువాయి

20 లక్షల ఉద్యోగాల కల్పన హామీ నెరవేరుస్తామని అన్నారు. ఉగాది పచ్చడి జీవితాలను ప్రతిబింబిస్తుందని, షడ్రుచుల తరహాలో జీవితంలోనూ కష్టసుఖాలు ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. 2047 నాటికి తెలుగుజాతిని అగ్రస్థానంలో నిలిపేలా సంకల్పం తీసుకుని ముందడుగు వేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు.

మన సంస్కృతికి విదేశాల్లో తెలుగువారే బ్రాండ్ అంబాసిడర్లు

'మన పండగలు, ఆచారాల్లోనే సైన్స్ ఉంది. వాస్తు, సూర్య నమస్కారాలు ఇలాంటివే. యోగా, నేచురోపతి కూడా ప్రకృతి నుంచి వచ్చినవే. విలువలతో జీవనం గడిపేవారికి ఉన్న ఆనందం మరెవరికీ ఉండదు. మనకంటే విదేశాల్లోని ప్రవాసాంధ్రులు మన సంస్కృతీ సంప్రదాయాలు పాటించి బ్రాండ్ అంబాసిడర్లుగా మారారు. రాష్ట్రంలో ప్రతి వ్యక్తికీ ఆర్థిక, సామాజిక, ఆరోగ్యభద్రత అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. దివ్యాంగ శక్తి, స్త్రీశక్తి పథకాలతో దివ్యాంగులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ఎంతో ఆనందాన్ని కలిగించింది. సంపన్నులైన 10% మంది సమాజంలో అట్టడుగున ఉన్న 20% మందిని ఆదుకునేలా పీ4 కార్యక్రమాన్ని చేపట్టాం. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసి జాతికి అంకితమిస్తాం. దీనివల్ల కృష్ణా డెల్టాకు, విశాఖకు గ్రావిటీతో నీళ్లు వెళతాయి. తాగు, సాగునీటికి, పరిశ్రమలకు అవసరమైన నీటిని సరఫరా చేసేలా నీటి యాజమాన్య చర్యలు చేపడుతున్నాం. వేసవికి ముందే రాష్ట్రంలోని జలాశయాల్లో 65% మేర నీటి నిల్వలు ఉన్నాయి. 2024కు ముందు ఐదేళ్లూ ఎవరూ సంతోషంగా పండగలు చేసుకునే పరిస్థితి లేదు. ఎక్కడ చూసినా భయం, విధ్వంసం, దారుణాలు జరిగాయి. ఇప్పటికీ కుట్రలు చేస్తున్న అలాంటి దుష్టుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

వినియోగదారులకు న్యాయం అందించడంలో అగ్రస్థానం

వినియోగదారులకు న్యాయం అందించడంలో జాతీయస్థాయిలో ఏపీ అగ్రస్థానంలో నిలిచిందని ఒక నివేదిక వెల్లడించింది. యువతకు ఉద్యోగ కల్పనకు అత్యధిక ప్రాధాన్యమిస్తున్నాం. ఇప్పటివరకు 30,607 మందికి ప్రభుత్వోద్యోగాలు ఇచ్చాం. ప్రైవేటురంగంలో 6.28 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాం' అని సీఎం వివరించారు.

జాబ్ ఫస్ట్ కూటమి ప్రభుత్వ విధానం

జాబ్ ఫస్ట్ అనేది కూటమి ప్రభుత్వ విధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీనికి ఉగాది కానుకగా విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌ను జత చేశారు. "శ్రీపరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా వివిధ ప్రభుత్వశాఖల్లో 10,060 ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం. మే 15 నుంచి అక్టోబరు 15 వరకు వీటి నోటిఫికేషన్లు విడుదల చేస్తాం. ఉద్యోగార్థులు సన్నద్ధత, ప్రతిభతో అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరుతున్నాను" అని అందులో పేర్కొన్నారు.

## రూ. 3,24,234 కోట్లతో తెలంగాణ 2026-27 వార్షిక బడ్జెట్...

హైదరాబాద్: 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర వార్షిక బడ్జెట్ ను డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. రూ. 3,24,234 కోట్లతో బడ్జెట్ ను ఆయన సభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్ ప్రసంగం సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాము పాలకులం కాదని, ప్రజా సేవకులమని చెప్పారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసాన్ని తాము సరిదిద్దుతున్నామని చెప్పారు. దేశంలో తెలంగాణను నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమని భట్టి తెలిపారు. జాతీయ వృద్ధి రేటు కంటే తెలంగాణ వృద్ధి రేటు 2.7 శాతం ఎక్కువని వెల్లడించారు. రాష్ట్ర తలసరి ఆదాయం 1.9 రెట్లు పెరిగిందని చెప్పారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని సాధించడమే తమ లక్ష్యమని తెలిపారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.

బడ్జెట్ వివరాలు:

మొత్తం బడ్జెట్ - రూ.3,24,234 కోట్లు, రెవెన్యూ వ్యయం - రూ.2,34,406 కోట్లు, మూలధన వ్యయం - రూ.47,267 కోట్లు, ద్రవ్యలోటు - రూ.58,458 కోట్లు, తలసరి ఆదాయం రూ.4,18,931 కోట్లు, రైతు సంక్షేమం - రూ.23,179 కోట్లు, ఎస్సీ సంక్షేమం - రూ.11,784 కోట్లు, ఎస్టీ సంక్షేమం - రూ.7,937కోట్లు, బీసీ సంక్షేమం - రూ.12,511 కోట్లు, మైనారిటీ సంక్షేమం - రూ.3,769 కోట్లు, విద్యుత్ - రూ.21,285 కోట్లు, విద్యా శాఖ - రూ.26,674 కోట్లు, సివిల్ సప్లయ్ - రూ.7,366 కోట్లు, పరిశ్రమలు - రూ.3,490 కోట్లు, చేనేత - రూ.258 కోట్లు, పశుసంవర్ధక శాఖ - రూ.1,529 కోట్లు, సాగునీటి ప్రాజెక్టులు - రూ.22,615 కోట్లు, రవాణా శాఖ - రూ.12,759 కోట్లు, పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ - రూ.17,907కోట్లు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి - రూ.33,688 కోట్లు, వైద్యం - రూ.13,679 కోట్లు, కార్మికుల సంక్షేమం - రూ.999 కోట్లు, మహిళా శిశు సంక్షేమం - రూ.3,143 కోట్లు, రాజీవ్ యువ వికాసం - రూ.6వేల కోట్లు, గృహ నిర్మాణం - రూ.7,430 కోట్లు, ఐటీ రంగం - రూ.875 కోట్లు, న్యాయ శాఖ - రూ.2,367 కోట్లు.

# గ్యాస్ ధరలపై భారీ ఎఫెక్ట్..

మొదటి పేజి తరువాయి




జలసంధిలో నౌకల రాకపోకలను ఏప్రిల్ తర్వాత కూడా ఇలానే అడ్డుకుంటే.. చమురు ధర ఒక బ్యారెల్ 180 డాలర్ల వరకు పెరగొచ్చని సౌదీ అరేబియా అంచనా వేస్తోంది. ఈ మేరకు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఫిబ్రవరి 28న ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా మధ్య యుద్ధం మొదలైన సంగతి తెలిసిందే. యుద్ధానికి ముందు బ్రెంట్ క్రూడ్ ఒక బ్యారెల్‌కు 70 డాలర్లుగా ఉంది. తాజాగా ఒక దశలో అది 119 డాలర్లకు చేరుకుంది . ఈ పరిణామాలపై సౌదీ విదేశీ వ్యవహారాల నిపుణుడు ఉమర్ కరీం మాట్లాడుతూ.."ఎర్ర సముద్రంలోని టెర్మినళ్లపై దాడి జరిగితే.. రవాణాకు అడ్డంకి ఏర్పడితే.. ముడిచమురు ధర 150 డాలర్లకు పెరగడం అసాధ్యమేమీ కాకపోవచ్చు" అని పేర్కొన్నారు.

ఇరాన్ ఇక యురేనియం శుద్ధి చేయలేదు: నెతన్యాహు

హర్మూజ్ ఎఫెక్ట్‌తో గల్ఫ్ దేశాలు కొత్త మార్గాలపై దృష్టిపెడుతోన్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో సౌదీ అరేబియా ఎర్ర సముద్రం మీదుగా చమురు ఎగుమతులను పెంచింది. అక్కడి యాన్బు పోర్టు సమీపంలోని అరామ్‌కో రిఫైనరీపై డ్రోన్ దాడి చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే హర్మూజ్ అంతరాయాలు కొనసాగుతుండగా.. ఎర్రసముద్రం టెర్మినళ్ల పైనా దాడులు కొనసాగితే సంక్షోభం మరింత ముదరొచ్చనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

గ్యాస్ ధరలపై భారీ ఎఫెక్ట్..

ఖతార్‌లో ఉన్న ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ క్షేత్రం రస్ లఫాన్‌పై ఇరాన్ దాడి చేసిన సంగతి తెలిసిందే. దీని మరమ్మతులకు సుదీర్ఘ సమయం పట్టే అవకాశం ఉందని పారిస్‌లోని గ్లోబల్ ఎనర్జీ పాలసీ కేంద్ర పరిశోధకురాలు అన్నె సోఫీ అంచనా వేశారు. "నష్ట ప్రభావం ఏ స్థాయిలో ఉందో ఇంకా మనకు తెలియదు. కానీ ఇతర ఎల్ఎన్‌జీ కేంద్రాల్లో గతంలో జరిగిన ఘటనలను బట్టి చూస్తే.. దానిని సాధారణస్థితికి తీసుకురావడానికి నెలల సమయం పట్టొచ్చు. దీంతో గ్యాస్ ధరలపై ప్రభావం భారీగా ఉండొచ్చు" అని పేర్కొన్నారు

# కూటమి ప్రభుత్వం రాష్ట్ర యువతకు తీపి కబురు

మొదటి పేజి తరువాయి

జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసినట్లు ఆయన ప్రకటించారు. నిర్దేశిత సమయంలోనే ఈ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ... ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం యువత ఆకాంక్షలను మనసుతో అర్థం చేసుకుంటోందని తెలిపారు. ఈ ఏడాది విడుదల చేసే నోటిఫికేషన్ల ద్వారా గ్రూప్ 1, గ్రూప్ 2, ఇంజనీరింగ్, టీచింగ్, యూనిఫాం సర్వీసెస్ వంటి పలు విభాగాల్లో పోస్టులను భర్తీ చేయనున్నట్లు వివరించారు. గత 20 నెలల కాలంలో తమ ప్రభుత్వం 30,607 ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిందని పవన్ గుర్తుచేశారు. ఇటీవల ఉపాధ్యాయ, కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికైన వారికి నియామక పత్రాలు అందించినప్పుడు యువత కళ్లలో ఆనందం చూశామని తెలిపారు. తాజా ప్రకటన నేపథ్యంలో ఉద్యోగార్థులు ఏమాత్రం సమయం వృథా చేయకుండా ప్రిపరేషన్‌లో నిమగ్నం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

### ఇది నిరుద్యోగులను వంచించడమే..
## చంద్రబాబుది పచ్చి మోసం

అమరావతి: ఉగాది పర్వదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేవలం 10,060 పోస్టులతో క్యాలెండర్ విడుదల చేసి, నిరుద్యోగ యువతను నమ్మించి నయవంచన చేశారని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఖాళీలుంటే, ప్రభుత్వం ప్రకటించిన పోస్టుల సంఖ్య "ఖాళీలు బారెడు.. నోటిఫికేషన్లు చారెడు" అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ఉగాది రోజున సీఎం చంద్రబాబు 10,060 పోస్టుల భర్తీకి జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేశారు. మే 15 నుంచి అక్టోబరు వరకు ఈ నియామకాలు పూర్తి చేస్తామని, ఇకపై ప్రతి ఏటా ఉగాదికి క్యాలెండర్ ఇస్తామని ప్రకటించారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామన్న హామీని నెరవేరుస్తామని స్పష్టం చేశారు. అయితే, ప్రభుత్వ ప్రకటనపై షర్మిల ఘాటుగా స్పందించారు. "కొండంత రాగం తీసి కూసంత పాట పాడినట్లు" కూటమి ప్రభుత్వ తీరు ఉందని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో చంద్రబాబు చేసింది పచ్చి మోసమని, ముష్టి 10 వేల పోస్టులకు షెడ్యూల్ ఇచ్చి గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. రెండేళ్లుగా నిరుద్యోగులను ఊరించి చివరకు ఉసూరుమనిపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వివిధ శాఖల్లోని ఖాళీలపై ఆమె ప్రభుత్వాన్ని నిలదీశారు. "విద్యాశాఖలో 30 వేలు, పోలీస్ శాఖలో 19,999, ఇంజనీరింగ్ విభాగంలో 20 వేలు, పంచాయతీ రాజ్‌లో 26 వేలు, మున్సిపల్ శాఖలో 27 వేలు, రెవెన్యూలో 13 వేలు, వైద్యశాఖలో 26 వేల ఖాళీలను వెంటనే నింపుతామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?" అని షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలోని 153 విభాగాల్లో కలిపి 1.80 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, రెండేళ్లకు కలిపి కనీసం 50 వేల ఉద్యోగాలనైనా భర్తీ చేయాల్సి ఉందని ఆమె అన్నారు. 50 లక్షల మంది నిరుద్యోగులున్న రాష్ట్రంలో ఇలాంటి క్యాలెండర్లు కాకుండా భారీ స్థాయిలో ఖాళీలను భర్తీ చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. అలాగే, ప్రతిపక్షంలో ఉండగా ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల దరఖాస్తుకు వయోపరిమితిని 42 నుంచి 46 ఏళ్లకు పెంచాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. కోచింగ్ సెంటర్లలో లక్షలు ఖర్చు చేసి ఎదురుచూస్తున్న యువతకు న్యాయం చేయాలని షర్మిల డిమాండ్ చేశారు.

## జగన్ తన మేనల్లుడికి, మేనకోడలికి అన్యాయం చేశాడు

అమరావతి: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆయన సోదరి, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మధ్య గత కొంతకాలంగా కొనసాగుతున్న ఆస్తుల వివాదం మరోసారి తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంపై వారి తల్లి వైఎస్ విజయమ్మ స్వయంగా స్పందించారు. కుటుంబ ఆస్తుల పంపకాలపై పూర్తి స్పష్టతనిస్తూ ఆమె ఓ అడ్వొకేట్ నోటరీ విడుదల చేశారు. ఆ నోటరీ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ లేఖలో ఆమె తన కుమారుడు జగన్ తీరుపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేయడం గమనార్హం. "2009లో వైఎస్ రాజశేఖర రెడ్డి గారి మరణం వరకున్న ఆస్తులన్నీ కుటుంబ ఆస్తులే . ఆస్తుల పంపకం ఎప్పుడూ జరగ లేదు. అన్ని ఆస్తులను నలుగురు మనుమలకు సమానంగా పంచాలని వైఎస్సార్ ఉద్దేశం. ఇది ఆయన ఆదేశం కూడా. దగ్గర వాళ్ళందరికీ తెలిసిన వాస్తవమిది. ఎంవోయూలో షర్మిలకు రాసిన ప్రతి ఆస్తి న్యాయంగా ఆమెకు చెందాల్సినవే. అందుకే జగన్ ఎంవోయూ రాశాడు (నిజానికి తనకు తక్కువే రాశాడు. సరస్వతి సిమెంట్ తో సహా ఎంవోయూలో లేని యెలహంక ల్యాండ్ కూడా షర్మిలదే. ఇచ్చాను అని చెప్తున్న డబ్బు షర్మిల వాటాకు ఇచ్చిన డివిడెండ్ మాత్రమే). ఆస్తులు విషయంలో జగన్ తన మేనల్లుడికి, మేనకోడలికి ఇప్పటివరకు అన్యాయం చేశాడు. ఎప్పటికైనా న్యాయం చేస్తాడని తన తల్లిగా ఆశిస్తున్నాను. ఆస్తుల పంపకం జరగలేదు. షర్మిలకు ఇచ్చినటువంటి ఆస్తుల లాంటివే వైఎస్సార్ గారు జగన్ కు కూడా ఇచ్చారు. అది ఆస్తి పంపకం కాదు. నిజం ఏమిటో నా దేవుడికి, నా కొడుకుకి కూడా తెలుసు. గోబెల్స్ ప్రచారం చేయడానికి మీరు ఎవరు? మీరు ఎంత కాదన్నా దేవుడి న్యాయమే న్యాయం. అసత్యాల ప్రచారం మానుకోవాలని వైఎస్సార్ భార్యగా చేతులు జోడించి అడుగుతున్నాను. మళ్లీ మళ్లీ మీడియాలో ప్రస్తావించొద్దని వేడుకుంటున్నా. దేవుని సాక్షిగా నేను రాసినవన్నీ వాస్తవాలు మాత్రమే" అంటూ విజయమ్మ తన నోటరీలో పేర్కొన్నారు.

## వాడీవేడిగా తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా కొనసాగాయి. ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో తన బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించగానే.. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఊహించని రీతిలో నిరసన వ్యక్తం చేసింది. ప్రభుత్వం ప్రజల 'చెవిలో పూలు' పెట్టి మోసం చేస్తోందని అంటూ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా తమ చెవుల్లో రంగు రంగుల పువ్వులు పెట్టుకుని సభలోకి వచ్చారు. బడ్జెట్ ప్రసంగం మొదలవ్వగానే బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు దూసుకెళ్లారు. ఆరు గ్యారంటీలు ఏమయ్యాయి? నిరుద్యోగ భృతి ఎక్కడ? రెండు లక్షల ఉద్యోగాల హామీ ఏమైంది? అంటూ నినాదాలతో సభను హోరెత్తించారు. భట్టి విక్రమార్క ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేసిన బీఆర్ఎస్ నేతలు, అనంతరం నిరసనగా సభ నుండి వాకౌట్ చేశారు. సభ నుంచి బయటకు వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శాసనసభ ఎంట్రీ గేట్ వద్ద బైఠాయించి ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వంపై విమర్శలు సంధించారు. "పెళ్లి చేసుకునే ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని చెప్పి ఇప్పుడు మొహం చాటేస్తున్నారు. ఇది పేద మహిళలను వంచించడమే" అని ధ్వజమెత్తారు. రెండు లక్షల ఉద్యోగాల భర్తీ విషయంలో ప్రభుత్వం మాట తప్పిందని, యువతను నట్టేట ముంచిందని ఆరోపించారు.

### చంద్రబాబు పంచాంగ శ్రవణం
## సాక్షిగా ప్రజలకు అబద్ధాలు చెప్పారు

హైదరాబాద్: ముఖ్యమంత్రి చంద్రబాబు పంచాంగ శ్రవణం సాక్షిగా ప్రజలకు అబద్ధాలు చెప్పారని మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు ఆర్కే రోజా మండిపడ్డారు. ప్రజలు సంతోషంగా ఉన్నారన్న సీఎం చంద్రబాబు వ్యాఖ్యలపై ఆమె ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కిందని దుయ్యబట్టారు. 18 ఏళ్లు దాటిన ప్రతి మహిళకు నెలకు రూ. 1,500 ఇస్తామన్న హామీ ఏమైంది? అది కేవలం ఓట్ల కోసమేనా? అని ఆమె ప్రశ్నించారు.

### కొత్తగా 2 లక్షల చేయూత పింఛన్లు..
## బడ్జెట్‌లో తెలంగాణ సర్కార్ కీలక ప్రకటన

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని పేదలు, వృద్ధులు, అభాగ్యులకు అండగా నిలుస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. 'చేయూత' పథకం కింద కొత్తగా మరో 2 లక్షల మందికి పింఛన్లు మంజూరు చేయనున్నట్లు ప్రకటించింది. శాసనసభలో 2026-27 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సందర్భంగా ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఈ తీపి కబురు అందించారు. ఈ నిర్ణయంతో, చాలా కాలంగా కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు పెద్ద ఊరట లభించినట్లయింది. తమ ప్రభుత్వం సంక్షేమానికే ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని భట్టి విక్రమార్క ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

### మత్స్యకారుల వివాదంతో నాకు సంబంధం లేదు..
## అసత్య ప్రచారాలు చేస్తే సహించను

తమిళనాడు బోట్ల వ్యవహారంలో తనపై సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ప్రచారాన్ని టీడీపీ రాజ్యసభ సభ్యుడు బీదా మస్తాన్ రావు తీవ్రంగా ఖండించారు. ఈరోజు నెల్లూరు జిల్లాలో పర్యటించిన ఆయన... మత్స్యకారుల మధ్య జరుగుతున్న వివాదంతో తనకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ వివాదానికి సంబంధించి తాను ఏ అధికారితో కానీ, గ్రామస్థులతో కానీ మాట్లాడలేదని, కావాలనే తన ప్రతిష్ఠకు భంగం కలిగించేలా కొందరు కుట్రలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మత్స్యకారుల ప్రయోజనాల కోసం నిరంతరం శ్రమించే తనపై ఇలాంటి ఆరోపణలు రావడం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

## 'జీవన్‌రెడ్డి పునరాలోచన చేస్తారని అనుకుంటున్నా'

జీవన్‌రెడ్డి తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటారని అనుకుంటున్నానని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. కేంద్ర నాయకత్వం తీసుకున్న నిర్ణయాలతో జీవన్ రెడ్డి మనస్థాపం చెంది ఉండవచ్చని, ఆయన మంత్రి పదవి ఆశించడంలో తప్పు లేదన్నారు. ఈ మేరకు జీవన్‌రెడ్డి రాజీనామా చేస్తారని నిర్ణయంపై సాక్షి టీవీతో శ్రీధర్‌బాబు మాట్లాడారు. జీవన్ రెడ్డికి భవిష్యత్ లో న్యాయం చేస్తామని మహేష్ కుమార్ గౌడ్, మీనాక్షి నటరాజన్ చెప్పారని, పార్టీ ఆదేశం మేరకే ఆయనతో చర్చలు జరిపామన్నారు. తప్పకుండా జీవన్‌రెడ్డి పునరాలోచన చేస్తారని అనుకుంటున్నానన్నారు.

# పేదలకు ఉచితవిద్య...

తెలుగు రాష్ట్రాలతో పాటు అవసరం ఉన్నవారికి...

మెగాస్టార్ చిరంజీవి కీలక ప్రకటన..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 21 (అఖండ భూమి న్యూస్):** వెండితెర మెగాస్టార్ ,కోట్లాది అభిమానులు, ప్రేక్షకులని అలరి స్తున్న చిరంజీవి. సేవా కార్యక్ర మాల్లో కూడా ముందుంటూ నిజ జీవితంలో రియల్ హీరోగా ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఆయన స్థాపించిన చిరంజీవి ఛారి టబుల్ ట్రస్ట్, బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్ వంటి సంస్థలు దశాబ్దాలుగా ప్రజా సంక్షేమంలో కీలక పాత్ర పోషిస్తూ, అనేక సంక్షోభ సమయాల్లో ప్రజలకు ప్రాణ దాతలుగా నిలిచాయి. ఇక ఉగాది ప్రత్యేక కార్యక్రమంలో చిరంజీవి ఒక ముఖ్యమైన కొత్త కార్యక్రమం గురించి చెప్పారు. 'రక్తం ప్రాముఖ్యతను, రక్తం కొరత కారణంగా ఎన్ని ప్రాణాలు పోతున్నాయో నేను అర్థం చేసుకున్నప్పుడు, నా అభిమాను లందరినీ రక్తదానంలో పాల్గొనేలా స్ఫూర్తిని ఇవ్వాల్సిన అవసరం ఉందని నాకు అనిపించింది. ఆ ఆలోచన నాకు 25 ఏళ్ల క్రితమే కలిగింది. నేను కేవలం అక్కడితోనే ఆగిపోదలచుకోలేదు. భవిష్యత్ పేద ప్రజలకు విద్యను ఎలా అందించాలనే దానిపై ఇప్పుడు ఆలోచిస్తున్నాను. నటుడు సూర్య 'అగరం ఫౌండేషన్'ను ప్రారంభించారు. ఇప్పుడు, నేను ఆయన నుంచి స్ఫూర్తి పొంది ఉచిత విద్యాబోధనను ప్రారంభించాలనుకుంటున్నాను. కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే కాదు, ఎక్కడైతే అవసరం ఉంటుందో, అక్కడ ఉచిత విద్యను అందించే దిశగా కృషి చేస్తాను. ఈ కొత్త విద్యా కార్యక్రమం వివరాలను త్వరలో ప్రకటిస్తాం.' అని తెలిపారు. ఈ సేవా కార్యక్రమాలను ఆయన కుమారుడు రామ్ చరణ్ పర్యవేక్షిస్తున్నారు.

# శ్రీవారి వస్త్రాలకు రూ.43 కోట్లు..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 21 (అఖండ భూమి న్యూస్):** శ్రీ వేంకటేశ్వర స్వామికి, తితిదే అనుబంధ ఆలయాలకు వస్త్రాల కొనుగోలుపై తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) పాలకమండలి కీలక నిర్ణయం తీసుకుంది.

# ఏపీలో రేషన్ షాపుల్లో మళ్ళీ కిరోసిన్ పంపిణీ...

ఏపీలో వచ్చే సోమవారం నుంచి లీటరు చొప్పున కిరోసిన్ పంపిణీ..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 21 (అఖండ భూమి న్యూస్):** హోర్ముజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతల ప్రభావంతో విశాఖపట్నానికి ఈ నెల 21వ తేదిన రావాల్సిన గ్యాస్ నౌక 26వ తేదిన చేరనున్నట్లు కేంద్రం సమాచారం ఇచ్చిందని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. అప్పటి వరకు సరఫరాలో అంతరాయం లేకుండా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు చర్యలు తీసుకుంటున్నాయని చెప్పారు. ప్రస్తుతం గ్యాస్ కొరత నేపథ్యంలో కేంద్రం కేటాయించిన 2800 కిలో లీటర్ల కిరోసిన్ ను వచ్చే సోమవారం నుంచి రేషన్ ద్వారా గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో లీటరు చొప్పున పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

# మనస్థాపం చెంది రిటైర్డ్ సింగరేణి కార్మికుడు ఆత్మహత్య



**బెల్లంపల్లి మార్చి 21(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా తాండూరు మండలం నివాసం తంగళ్లపల్లిలో శనివారం వృద్ధుడు ఉరివేసుకొని చనిపోవడం జరిగింది.ఈ సందర్భంగా తాండూర్ ఎస్ఐ వివరాలు వెల్లడించారు.మృతుడు జాడి మండయ్య సింగరేణిలో ఉద్యగం చేసి పదవి విరమణ పొంది ప్రస్తుతనికీ తంగాలపల్లిలో తన కొడుకుతో కలిసి ఉంటున్నాడన్నారు.మృతునికీ గత 2 సంత్సరాల క్రితం పక్షవాతం రావడంతో అప్పటి నుంచి మృతుడు మండయ్య తన రోజు వారీ పనులు కూడా చేసుకోలేని స్థితిలో ఉండేవాడన్నారు. అదే విషయం గురించి ప్రతి రోజు ఆలోసించుకుంటూ బాధపడుతూ ఉండేవాడు.శనివారం ఉదయం సుమారుగా 09:20 గంటలకు కాలకృత్యాలు తీర్చుకోవడానికి ఇంటి దగ్గరలో ఉన్న బాత్రూమ్లోకి వెళ్ళి ఎంత సేపు అయిన బయటకు రాకపోవడంతో ఇంట్లో వాళ్ళు వెళ్ళి చూడగా మృతుడు మండయ్య బాత్రూంలో ఉన్న రాడుకు తాడుతో మెడకు ఉరి పెట్టుకొని చనిపోయి ఉన్నాడు.వెంటనే బంధువులు ఊరితాడు తీసి సిపిర్ చేసిన అప్పటికే మృతుడు చనిపోయాడు.మృతుడు పక్షవాతం రావడంతో రోజు వారి పనులు కూడా చేసుకోలేకపోతున్నాననే బాధతో మనస్థాపం చెంది ఉరి వేసుకొని చనిపోయాడు.మృతుని మరణంపై ఎలాంటి అనుమానం లేదని కొడుకు పోశం ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చెయ్యడం జరిగిందన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన కోడి బ్రదర్స్...!



**చండూరు మండలం మార్చి 21 (అఖండ భూమి న్యూస్):** రంజాన్ పవిత్ర మాసంలో ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుతూ అలాయ్ బలేయ్ చేస్తూ కులమతములకు అతీతంగా చండూర్ పట్టణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో బాగుండాలని కోరుకుంటూ ప్రార్థన చేశారు..ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్, చండూరు మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ-అధ్యక్షులు కోడి గిరి బాబు,చండూరు మున్సిపల్ చైర్మన్, గాంధీజీ విద్యాసంస్థలు చండూరు-నాంపల్లి చైర్మన్, ట్రస్మా నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, చండూరు మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ,7వ వార్డు కౌన్సిలర్ కోడి, సుష్మ వెంకన్న,2వ వార్డు కౌన్సిలర్ బుషిపాక వాసు, 10వ వార్డు కౌన్సిలర్ కటకం రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐతరాజు మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాస కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడ వెంకటేశం, గాంధీజీ విద్యాసంస్థలు-చండూరు డైరెక్టర్ సరికొండ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు పున్న సైదులు,ఏకలపు ఆంజనేలు,బోడ విజయ్,ముస్లిం మత పెద్దలు మొలిసాబ్ , ఖమ్రూ, ఖలీల్, సాధక్, హైమద్, జావీద్,నిరంజన్ అలీ,ఎజస్, వహీద్, ముజ్జు, జమీల్, షరీఫ్, గౌస్, చాంద్ పాషా, రషీద్,,రహీం బాబా, సమీర్, కరంట్ శేరిఫ్, సజ్జు,జన్ను, నజీర్,ముజిబ్, బషీర్, జాఫర్, అఖిల్, సర్వర్, జబ్బర్, సత్తార్, లతీఫ్, జాని ,నాసర్, ఫయుం,ఖయ్యూం,అలిం, గౌస్, ఇస్మాయిల్, అబ్దుల్,రఫీ,ఇమ్రాన్,అజిమ్,అదిల్,ఫెరోజ్, జావీద్, అక్రమ్, మోబిన్, యువత తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా రంజక బడ్జెట్...!

నల్లగొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత



**నల్లగొండ జిల్లా మార్చి 21 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా పాలన ఆర్థిక మంత్రివర్యులు భట్టి విక్రమార్క, శాసనమండలిలో ఉత్తంకుమార్ రెడ్డి గారలు ప్రవేశపెట్టిన 2026-2027 బడ్జెట్ ప్రజారాజకంగా ఉన్నదని నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత అన్నారు..విద్య,వైద్యం, వ్యవసారంగం, పంచాయతీరాజ్, యువతకు ఉపాధి కల్పించే రాజీవ్ యువ వికాసం కు పెద్ద ఎత్తున కేటాయింపులు జరిపినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదములు..చరిత్రలో ఎన్నడు బిసి, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీలకు ఇంత పెద్ద ఎత్తున ఎవరూ ఇలాంటి కేటాయింపులు జరుపలేదని ఇది కాంగ్రెస్ సారాధ్యంలోనీ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మాత్రము ఖ్యాతి దక్కుతుందని కొనియాడారు..దళిత బహుజనుల,మైనార్టీల అభివృద్ధికి తోడ్పాటును అందించే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాతృనునని ఆయన ప్రశంసించారు.

# సామాజిక సేవలో దూసుకుపోతున్న 'చండూరు వాలా' టీం...!

చింతల ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో

ఘనంగా సేవా కార్యక్రమాలు

**చండూరు మండలం మార్చి 21 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా చండూరు పట్టణ కేంద్రంలో సామాజిక బాధ్యతతో కూడిన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ 'చండూరు వాలా' (చండూర్ వాలా) ఇన్స్టాగ్రామ్ టీం అందరి ప్రశంసలు అందుకుంటోంది..తాజాగా, పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ చింతల ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో ఈ టీం సభ్యులు స్వచ్ఛందంగా పాల్గొని ప్రత్యేక సేవా కార్యక్రమాలను నిర్వహించారు..రెండవ సేవా కార్యక్రమం విజయవంతం ఇన్స్టాగ్రామ్ వేదికగా ఒక్కటైన యువత, కేవలం సోషల్ మీడియాకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలనే సంకల్పంతో ఈ టీంను ఏర్పాటు చేశారు..గతంలో శిర్దేపల్లి రోడ్డులోని శ్రీ నాగుల ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద మొదటి సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన ఈ బృందం, ఇప్పుడు ఆంజనేయస్వామి గుడి వద్ద తమ రెండవ కార్యక్రమాన్ని నిర్వహించింది..పాల్గొన్న టీం సభ్యులు ఈ సేవా కార్యక్రమంలో చండూరు వాలా టీం ప్రతినిధులు హరీష్, శివాజీ, శివ చరణ్, విజయ్, నాగ, శివ మల్లేష్, వంశీ, రాజు, రోహిత్, శ్రీరామ్, చరణ్



తదితరులు పాల్గొని తమ వంతు సహకారాన్ని అందించారు..ప్రజల సంక్షేమమే లక్ష్యం "ప్రజల సంక్షేమమే మా బలం" అనే నినాదంతో ముందుకు సాగుతున్న చండూరు వాలా టీం,స్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తోంది..పట్టణ అభివృద్ధిలో మరియు ప్రజలకు ఎదురయ్యే ఇబ్బందుల్లో భాగస్వాములవుతూ ఆదర్శంగా నిలుస్తోంది..చండూరు వాలా టీం విజ్ఞప్తి చండూరు పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి, అలాగే సామాజిక సేవా కార్యక్రమాలకు మద్దతు తెలపడానికి ఇన్స్టాగ్రామ్లో 'చండూర్ వాలా' పేజీని ఫాలో అవ్వాలని కోరుతున్నారు..స్థానిక యువత చేస్తున్న ఈ ప్రయత్నాన్ని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించి, సోషల్ మీడియా వేదికగా వారిని సపోర్ట్ చేయాలని టీం సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# చింతల ఆంజనేయస్వామిని దర్శించుకున్న ప్రముఖ సిద్ధాంతి పెండ్యాల హనుమంతరావు...!

శ్రీ 'పరాభవ' నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ

**చండూరు మండలం మార్చి 21 (అఖండ భూమి న్యూస్):** నల్గొండ జిల్లా చండూరు మండలం గుండ్రపల్లి గ్రామ వాస్తవ్యులు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, 'శతాబ్ది పంచాంగ' కర్త బ్రహ్మశ్రీ పెండ్యాల హనుమంతరావు సిద్ధాంతి శనివారం చండూరు పట్టణ కేంద్రంలోని ప్రసిద్ధ చింతల ఆంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించారు..ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలను నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆయన రూపొందించిన శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగాన్ని ఘనంగా ఆవిష్కరించారు..

**ఆలయంతో విడదీయలేని అనుబంధం...!**

ఈ సందర్భంగా పెండ్యాల హనుమంతరావు విలేకరులతో మాట్లాడుతూ,చింతల ఆంజనేయస్వామిపై తనకున్న భక్తిని,ఈ ఆలయంతో తన జీవితానికి ఉన్న విడదీయలేని సంబంధాన్ని గుర్తుచేసుకున్నారు.."నా జన్మకు, ఈ పుణ్యక్షేత్రానికి దగ్గరి సంబంధం



ఉంది. మా మాతృమూర్తి గర్భవతిగా ఉన్న సమయంలో ఈ చింతల ఆంజనేయస్వామిని దర్శించుకుని, మొక్కుకున్నారట..ఆ స్వామివారి ఆశీస్సుల ఫలితంగానే నేను జన్మించానని మా పెద్దలు చెబుతుండేవారు..అందుకే ఈ ఆలయాన్ని దర్శించుకోవడం నాకు ఎంతో తృప్తినిస్తుంది," అని ఆయన ఉద్వేగంగా పేర్కొన్నారు..

**పంచాంగ విశేషాలు...!**



తాను రూపొందించిన నూతన సంవత్సర పంచాంగం గురించి వివరిస్తూ, భక్తులకు, జ్యోతిష్య శాస్త్ర అనురాగులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గ్రహగతులు, పండుగలు, శుభ ముహూర్తాల సమాచారంతో ఈ పంచాంగాన్ని శాస్త్రోక్తంగా తీర్చిదిద్దినట్లు ఆయన వివరించారు..ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, స్థానిక ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు-ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు కురుపాటి గణేష్, చండూరు వాలా టీం బృందం,లైన్మెన్ వెంకన్న,మరియు పెండ్యాల వారి శిష్యబృందం పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలుగా నొక్కు భాగ్యవతి నియమకం



**గండేపల్లి మార్చి 21 (అఖండ భూమి న్యూస్):** ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలుగా నొక్కు భాగ్యవతిని ఆర్ టి యు జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎం వెంకటస్వామి రాష్ట్ర అధ్యక్షులు పులి ప్రసాద్ లు బెంగళూరులో జరిగిన సభలో నియమించారు అని పులి ప్రసాద్ అన్నారు అనంతరం పులి ప్రసాద్ మాట్లాడుతూ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎం వెంకటస్వామి ఆదేశముల మేరకు రిపబ్లికన్ ట్రేడ్ యూనియన్ కి అనుబంధమైన ఆశా వర్కర్ల సమస్యలపై ఉద్యమించడానికి కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది గ్రామ ఆరోగ్య వ్యవస్థకు ప్రభుత్వానికి మధ్య వారిదిగా పనిచేస్తూ ముఖ్యంగా మాత శిశు మరణాలను తగ్గించడంలో కీలక పాత్ర వహిస్తూ గ్రామీణ ప్రాంతంలో ప్రజల ఆరోగ్య వివరాలు తెలుసుకుని ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి సమాచార అందించే ఆరోగ్య వారదులు. ఆశా కార్యకర్తలు గర్భిణీలకు మందులు అందించడంలో కీలకపాత్ర వహిస్తున్నారు అటువంటి ఆశ లు వేతన స్థిరీకరణకు నోచుకోని వర్కర్లు అని సర్వేల పేరిట అదనపు భారం మోస్తున్నారు అని అన్నారు ఆశ కార్యకర్తలు గర్భిణీ స్త్రీలను గుర్తించడం వారికి నెల నెల టీకాలు వేయించడం ప్రభుత్వ ఆసుపత్రులకు తీసుకువెళ్లి పరీక్షలు నిర్వహించడం పారిశుద్ధ్యం మరియు ప్రభుత్వం అందించే ఇతర సేవలు వంటి ఆరోగ్య మరియు ఆరోగ్య సంబంధిత సేవలకు ప్రజల ప్రాక్యాతన సులభతరం చేయడం గ్రామ ఆరోగ్యం పరిశుభ్రం తరహా పరిహారం లేకుండా భారతదేశంలో ఆశ వర్కర్లు గౌరవం మరియు న్యాయం అనువదించబడినది వారి మొదటి సంప్రదింపు సంరక్షణ అందిస్తారు ప్రాథమిక ఔషధాలను అందిస్తారు జనన సంసిద్ధత మరియు తల్లిపాలు వంటి సమస్యలపై మహిళలకు సలహాలు ఇస్తారు ఆశా కార్యకర్తలు అంటే ప్రజలను ఆరోగ్య వ్యవస్థతో అనుసంధానించడంలో సహాయపడడానికి స్వచ్ఛందంగా పనిచేసే శిక్షణ పొందిన స్థానిక మహిళలు అవగాహన పెంచడం ఆరోగ్య సంరక్షణ వంటి పనులు చేస్తున్న వారికి సరైనటువంటి గుర్తింపు ప్రభుత్వాలు ఇవ్వడం లేదు ఆశ వర్కర్లకు నెలకు 26 వేల రూపాయలు జీతం ఇవ్వాలని పులి ప్రసాద్ అన్నారు మండల జిల్లా రాష్ట్రస్థాయి కమిటీలు నియమిస్తున్నానని పులి ప్రసాద్ అన్నారు.

# ఈ నెల 23 నుండి 29 వరకు ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన శిక్షణా తరగతులు :డిఆర్ఓ మాలోల



**అనంతపురం, (ఏబీ నెట్వర్క్ ) మార్చి 21 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 23 నుండి 29 వరకు ఆర్ట్స్ కళాశాలలోని కామర్స్ కాన్ఫరెన్స్ హాల్ మరియు ఫిజిక్స్ కాన్ఫరెన్స్ హాల్ లో మొదటి దశ జనాభా గణన ప్రక్రియపై క్షేత్రస్థాయి శిక్షకులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు డిఆర్ఓ మాలోల ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఇదివరకే ఎంపిక చేసిన 82 మంది క్షేత్రస్థాయి శిక్షకులను 3 బ్యాచ్ లుగా విభజించి ప్రత్యేక అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో మొదటి దశ జనాభా గణనలో భాగంగా ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన ప్రక్రియను హెచ్.ఎల్.ఓ యాప్ నందు నమోదు చేయు విధానమును వివరించడం జరుగుతుందని తెలిపారు. నిష్ణాతులైన శిక్షకుల ద్వారా ఏర్పాటు చేసిన ఈ తరగతులలో క్షేత్రస్థాయి శిక్షకులు షెడ్యూల్ ప్రకారం విధులకు తప్పనిసరిగా హాజరై శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# జనార్ధనస్వామి సేవలో సీనియర్ జర్నలిస్టు కొండ్రెడ్డి శ్రీనివాస్







**ఆలమూరు,మార్చి 21(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు జనార్ధనస్వామి వారి ఆలయాన్ని సీనియర్ జర్నలిస్టు కొండ్రెడ్డి శ్రీనివాస్ శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ పాలకమండలి చైర్మన్ బైరిశెట్టి రాంబాబు సాదర స్వాగతం పలికారు. ఐదు వేల ఏళ్లనాటి ఆలయాన్ని దర్శించుకోవడం ఆనందంగా ఉందని శ్రీనివాస్ అన్నారు. దర్శనానంతరం బైరిశెట్టి రాంబాబు కొండ్రెడ్డిని స్వామివారి శేషవస్త్రం, తులసిమాలతో సత్కరించారు.

# ప్రపంచ కవితా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సాహితీవేత్త

శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కుల నాసరయ్య



**త్రిపురాంతకం మార్చి 21 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలానికి చెందిన స్థానిక కవి, ప్రముఖ రచయిత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కుల నాసరయ్య శనివారం ప్రపంచ కవితా దినోత్సవం పురస్కరించుకొని మీడియాతో మాట్లాడుతూ పండితులకు పామరులకు అర్థమయ్యే పద్య కవిత్వాన్ని ప్రజల నాలుకల యందు నాట్యమాడించిన మహాకవి విశ్వనరుడు గుఱ్ఱం జాషువా, ఆకాశమార్గమన విహరించే జగన్నాథ రథచక్రాలను మట్టిబాట పట్టించిన మహాకవి శ్రీశ్రీ కవిత్వానికి కాదేది అనర్హమన్న కవులందరి స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా ఉన్న కవులకు, కవిత్వ పాఠకులకు, విమర్శకులకు, పరిశోధకులకు ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అందరూ కలిసి కవిత్వాన్ని కాపాడుకుందాం. కవిత్వాన్ని పలచన చేసే ప్రయత్నాలను అడ్డుకుందాం. కవిత్వం పట్ల గౌరవాన్ని, ఇష్టాన్ని పెంచుకుందాం, కవిత్వాన్ని మానవ గుండెచప్పుళ్ళకు దగ్గర చేద్దాం. సమాజంలో మనుషులకు ఇంకెవరూ దిక్కులేనప్పుడు ఇదిగో నేనున్నాను అనగలిగిన కవులను ప్రోత్సహిద్దాం. కవిత్వం పరదామాటు కనుసైగలు కాదనీ, కవిత్వం పరదాలోపలి వాస్తవాల కళాత్మక వెలికితీత అని చాటి చెబుదాం. కవిత్వాన్ని కవిత్వంగా రాద్దాం. కవిత్వాన్ని కాపాడుకుందామని తెలిపారు.

# మెరుగైన వైద్యం అందించండి..!! ఎమ్మెల్యే గిత్త.జయసూర్య



**నందికొట్కూరు మార్చి 21 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిద్యాల మండలం ప్రాతకోట గ్రామానికి చెందిన,టి.డి.పి నాయకులు తెలుగు కాశీ కుమారుడు,పవన్ కళ్యాణ్ కర్నూలు పట్టణం రమేష్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని వారిని పరామర్శించి,డాక్టర్లను ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త.జయసూర్య వైద్యులను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో పగిద్యాల మండలం టి.డి.పి కన్వీనర్ పలుచాని.మహేశ్వర్ రెడ్డి,సగినేల.రమణ,తెలుగు వెంకటేశ్వర్లు,టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కిర్లంపూడి మదీనా జామియా మసీదులో ఘనంగా రంజాన్ వేడుకలు.





**కిర్లంపూడి, మార్చి 21 (అఖండ భూమి న్యూస్):**కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కిర్లంపూడి మదీనా జామియా మసీదులో రంజాన్ వేడుకలు శనివారం వైభవంగా నిర్వహించారు.పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని గత నెల రోజులుగా ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో,ఉపవాస దీక్షలు నిర్వహించారు.శుక్రవారం సాయంత్రం నెలవంక కనిపించడంతో ఆనందం వ్యక్తం చేశారు.దీంతో రంజాన్ వేడుకలను పురస్కరించుకొని శనివారం ఉదయం మండల కేంద్రమైన కిర్లంపూడిలో ఉన్న మండలంలోని పలువురు ముస్లిం సోదరులు మదీనా జామియా మసీదుకు చేరుకుని ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మత గురువు షంశుల్ హక్ పవిత్ర రంజాన్ మాసం ప్రత్యేకతను,రంజాన్ వేడుకల విశిష్టతను అందించిన సందేశం ముస్లిం సోదరులు శ్రద్ధగా ఆలకించారు.ప్రత్యేక ప్రార్ధనలు అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు హత్తుకుని ఈద్ ఉల్ ఫితర్ పర్వదినం సంతోషంగా గడిపారు.ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ శాంతి, ప్రేమ, ఐక్యతకు రంజాన్ మాసం ఎంతో ప్రతీక అన్నారు.ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ ప్రెసిడెంట్ మహమ్మద్ షాబుద్దీన్, కోశాధికారి షేక్ కాలేషా, గౌరవ అధ్యక్షులు షేక్ ఇబ్రహీం, ఎండి ఖయ్యం భాషా, షేక్ బషీర్, షేక్ కరీముల్లా అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.

## ఎస్సీ కాలనీలో సమస్యలకు చెక్ ఎంపీపీ మణికుమారి చొరవతో అభివృద్ధి పనులు

నీటి ట్యాంక్ ప్రారంభం, సీసీ రోడ్ల నిర్మాణంతో కాలనీలో సౌకర్యాల మెరుగుదల



**గొలుగొండ మార్చి 21 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం ఏ.ఎల్.పురం గ్రామంలోని ఎస్సీ హాస్టల్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఎంపీపీ గజ్జలపు మణికుమారి ప్రత్యేక చొరవ చూపుతున్నారు. కాలనీ అభివృద్ధి కోసం తన ఎంపీపీ నిధులను వినియోగిస్తూ వరుసగా పనులు చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగిస్తున్నారు. వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో కాలనీవాసుల మంచినీటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఎంపీపీ కీలక చర్యలు తీసుకున్నారు. ఎంపీపీ నిధులతో నిర్మించిన నూతన వాటర్ ట్యాంక్‌ను శనివారం ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. కాలనీలో గత కొంతకాలంగా ఉన్న నీటి సరఫరా సమస్యలను గుర్తించిన మణికుమారి, తన సొంత నిధులతో ప్రత్యేక ఏర్పాట్లు చేయించారు. ఇందులో భాగంగా నీటిని తోడేందుకు మోటార్‌ను అమర్చడంతో పాటు, నిరంతర నీటి సరఫరా కోసం 2,000 లీటర్ల సామర్థ్యం కలిగిన భారీ వాటర్ ట్యాంక్‌ను నిర్మించారు. అంతేకాకుండా, కాలనీలో రవాణా సౌకర్యాలను మెరుగుపరిచేందుకు కూడా చర్యలు చేపట్టారు. ప్రధాన రహదారి నుంచి కాలనీకి అనుసంధానంగా రూ.4 లక్షల వ్యయంతో ఒక సీసీ రోడ్డును, అలాగే మరో వీధిలో రూ.3 లక్షలతో మరో సీసీ రోడ్డును నిర్మించి కాలనీ రూపురేఖలను మార్చారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ, "వేసవి రాకముందే మా నీటి సమస్యలను గుర్తించి ట్యాంక్ నిర్మించిన ఎంపీపీకి కృతజ్ఞతలు. రోడ్లు, నీటి సౌకర్యాలతో మా కాలనీ ఇప్పుడు ఎంతో మెరుగ్గా మారింది" అని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోటర్ ఆపరేటర్ అప్పారావు, గ్రామస్తులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఏ.ఎల్.పురంలో ఘనంగా రంజాన్ పర్వదినం నిర్వహణ

-ప్రత్యేక నమాజ్‌లు, శాంతి--సౌభ్రాతృత్వం కోసం ప్రార్థనలు



**గొలుగొండ మార్చి 21 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం ఏ.ఎల్.పురంలో రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అల్లాహ్‌కు నమాజ్ అర్పించారు. తెల్లవారుజామున నుంచే ముస్లింలు పెద్ద సంఖ్యలో మసీదుకు చేరుకుని ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు కొత్త దుస్తులు ధరించి ఉత్సాహంగా పాల్గొనడం విశేషం. కుటుంబ సభ్యులతో కలిసి భక్తి శ్రద్ధలతో పాల్గొన్న భక్తులు దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యత నెలకొనాలని ప్రార్థించారు. మసీదు ఇమామ్ ఎండి కరీముల్లా ప్రార్థనలకు నాయకత్వం వహించి రంజాన్ పర్వదిన ప్రాముఖ్యతను వివరించారు. ఉపవాసం ద్వారా మనసు పవిత్రం అవుతుందని, పరస్పర సహనం, దయా గుణం పెంపొందించుకోవాలని సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర మతాల ప్రముఖులు కూడా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి అవసరమైన వారికి సహాయం అందించారు.

## ఉమా ఎడ్యుకేషనల్ సొసైటీలో ఘనంగా ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినోత్సవం

--దివ్యాంగులకు రూ.2.50 లక్షల విలువైన కృత్రిమ పరికరాల పంపిణీ






**కాకినాడ (వాకలపూడి) మార్చి 21 (అఖండ భూమి న్యూస్):** స్థానిక వాకలపూడి పంచాయతీలోని ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ కార్యాలయంలో ఈ రోజు "ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినోత్సవం" వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముంబైకి చెందిన "ఎమ్. పల్లోంజి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ప్రైవేట్ లిమిటెడ్" వారి ఆర్థిక సహకారంతో, సుమారు రూ. 2,50,000 (రెండు లక్షల యాభై వేల రూపాయల) విలువైన కృత్రిమ పరికరాలను దివ్యాంగులకు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ కార్య నిర్వాహక వర్గ సభ్యులు ఎస్.పి. రెడ్డి (ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్),పి. కనకరాజు,డాక్టర్ డి. విజయలక్ష్మి ,ఎన్. వెంకటేశ్వర్లు, కె. సత్యనారాయణ మరియు ఎస్. మహాలక్ష్మి పాల్గొని పంపిణీని ప్రారంభించారు.ఈ సందర్భంగా బోర్డు సభ్యులు మాట్లాడుతూ డౌన్ సిండ్రోమ్ ఉన్న పిల్లల పట్ల సమాజం సానుకూల దృక్పథంతో ఉండాలని, వారికి సరైన శిక్షణ, ప్రోత్సాహం అందిస్తే అద్భుతాలు సాధిస్తారని పేర్కొన్నారు. ఎమ్. పల్లోంజి గ్రూప్ వారి తోడ్పాటుతో సుమారు 60 మంది లబ్ధిదారులకు మూడు చక్రాల సైకిళ్లు, కృత్రిమ కాళ్లు, కాలిపర్స్, వీల్ చైర్లు, కళ్లజోళ్లు మరియు వినికిడి యంత్రాలను అందజేయడం సంతోషంగా ఉందన్నారు.అనంతరం సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.పి. రెడ్డి మాట్లాడుతూ సంస్థ కార్యనిర్వాహక సభ్యుల సమష్టి కృషి మరియు దాతల సహకారం వల్లే ఇంతటి భారీ వ్యయంతో కూడిన పరికరాలను ఉచితంగా అందించగలుగుతున్నామని తెలిపారు.ఈ సందర్భంగా లబ్ధిదారులందరికీ ఆయన తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. నారాయణ రెడ్డి, జాయింట్ డైరెక్టర్ ఎస్.వి.ఎస్.ఎన్. రెడ్డి, ఎస్. ఉమారెడ్డి, జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం సిబ్బంది, ప్రత్యేక విద్యా శిక్షకులు, ట్రైనీ విద్యార్థులు, లబ్ధిదారులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## గోవాలో కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించిన జగ్గంపేట కళాకారుణిలు

మాకు అన్ని విధాలా సహకరిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు కృతజ్ఞతలు. కూచిపూడి నృత్య గురువు ముళ్ళపూడివిజయలక్ష్మి



**కాకినాడ జిల్లా జగ్గంపేట మార్చి 21 (అఖండ భూమి న్యూస్):** తెలుగు వారి జీవనాడి కూచిపూడి అని కూచిపూడి నాట్యాన్ని , తెలుగు వారి పెద్ద పండగ అయినటువంటి ఉగాది రోజున మా గురువు కళారత్న డా చింతా రవిబాలకృష్ణ సారధ్యంలో వారి శిక్షణలో వారి నేతృత్వంలో గోవా మహానగరంలో కూచిపూడి నాట్య వైభవాన్ని ప్రదర్శించామని ఉగాది రోజున ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ, గోవా తెలుగు అసోసియేషన్ సంయుక్త నిర్వహణలో ఈ కార్యక్రమాలు జరిగాయని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మన తెలుగు బిడ్డ గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు ముఖ్యఅతిథిగా ఈ నృత్యాన్ని చూసి గవర్నర్ కళాకారుణిలను ప్రశంసలు అందించి అభినందించారు. కూచిపూడి నృత్య గురువు విజయలక్ష్మి తెలియజేశారు. ఈ సందర్భంగా జగ్గంపేట చేరుకున్న ఆమె మాట్లాడుతూ ఉగాది వేడుకల్లో మా పాప గురువు బృందంతో కూచిపూడి నృత్య ప్రదర్శన చేయడానికి గోవా ముఖ్య పట్నం పనాజీ వెళ్లడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా జగ్గంపేట కళాకారుణిలు ప్రదర్శించినటువంటి కూచిపూడి నృత్యాన్ని తిలకించిన ప్రేక్షకులు మంత్రముగ్ధులయి మమ్ములను మనసుపూర్తిగా ఆశీర్వదించి ప్రతీ ప్రదర్శనకు స్టాండింగ్ ఒవేషన్ ఇవ్వడం జరిగింది అని ఎక్కడో గోవా రాష్ట్రంలో మాకు జరిగిన ఈ గౌరవానికి మా సంతోషానికి అవధులు లేవు అని మా ప్రదర్శనలు ఎల్లప్పుడూ ఇలాగే సంపూర్ణ మద్దతు కలగాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామని మాకు అన్ని విధాలా సహకరిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు కృతజ్ఞతలు. కూచిపూడి నృత్య గురువు ముళ్ళపూడి.విజయలక్ష్మి. ఉగాది పండగ రోజున ఇంతటి గొప్ప అవకాశం ఇచ్చినటువంటి మా గురువుగారుఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ అవార్డ్ గ్రహీత ఎతీ.చింతా రవిబాలకృష్ణ కి, తెలుగు భాషా సాంస్కృతిక శాఖ వారికి , అలాగే తెలుగు సంఘం గోవా వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుకుంటు కూచిపూడి నృత్య టీచర్ ముళ్ళపూడి విజయలక్ష్మి తెలియజేశారు.

## సభ్యుల ఐక్యతతో పేకాల రవికి విజయం మల్లవరం ఎన్నికలలో సమన్వయం ప్రభావం



**గోకవరం, మార్చి 21 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం మల్లవరం గ్రామంలో జరిగిన పిసర్మెంట్ సొసైటీ ఎన్నికలు సభ్యుల ఐక్యతకు నిదర్శనంగా నిలిచాయి. అధ్యక్ష పదవికి పోటీ చేసిన పేకాల రవి పది ఓట్ల మెజార్టీతో గెలుపొందడం వెనుక సమన్వయంతో కూడిన బృందపని ప్రధాన కారణంగా భావిస్తున్నారు. ఎన్నికల ముందు నుంచే సభ్యులు ఒకే అభ్యర్థిని ముందుకు తీసుకురావడం, బాడీ మెంబర్లుగా బలమైన జట్టు ఏర్పాటు చేయడం గెలుపుకు దోహదపడింది. ముఖ్యంగా కార్యదర్శి, ఉపాధ్యక్షుడు మరియు ఇతర సభ్యుల సమన్వయం ఎన్నికలలో స్పష్టంగా ప్రతిఫలించింది. గ్రామస్థాయిలో సంఘటిత నిర్ణయాలు, పరస్పర నమ్మకం, ముందస్తు ప్రణాళిక ఈ విజయానికి కీలకంగా నిలిచినట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. భవిష్యత్తులో సొసైటీ అభివృద్ధికి ఈ కొత్త కమిటీ కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశముందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఆదివాసులకు సింగిల్ విండో విధానం అమలు చేయాలి



ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు వినతి

**దేవీపట్నం, మార్చి 21 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం క్యాంప్ కార్యాలయంలో ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డికి ఆదివాసుల సమస్యలపై ఏపీ ఆదివాసీ జేఏసీ నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఆదివాసులందరికీ సింగిల్ విండో విధానం తక్షణమే అమలు చేయాలని ప్రధానంగా కోరారు. ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 34 తెగలకు చెందిన 27.4 లక్షల ఆదివాసీలు జీవనం సాగిస్తున్నారని తెలిపారు. వీరిలో సుమారు 51 శాతం మంది నిరక్షరాస్యులుగా ఉండటం వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా వినియోగించుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సామాజిక పెన్షన్లు, వ్యవసాయ రుణాలు, రైతు సంక్షేమ పథకాలు, భూముల ఆన్లైన్ సేవలు, ఆరోగ్య, విద్య, గిరిజన సంక్షేమ, అటవీ తదితర శాఖల సేవలను పొందేందుకు పలు ధ్రువపత్రాలు, బయోమెట్రిక్ నమోదు అవసరం అవుతున్నప్పటికీ, షెడ్యూల్డ్ ప్రాంతాల్లో రోడ్డు సదుపాయాల లేమి, ఫోన్ సిగ్నల్ సమస్యలు కారణంగా ఆదివాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల సేవలను ఒకేచోట అందించే సింగిల్ విండో విధానం అమలు చేయడం ద్వారా ఆదివాసులకు పెద్ద ఊరటనిస్తుందని జేఏసీ నాయకులు సూచించారు. అదేవిధంగా దేవీపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అనుబంధంగా ఆదివాసి విద్యార్థుల కోసం హాస్టల్ భవనం నిర్మించాలని కోరారు. ఇందుకూరు జడ్పీ హైస్కూల్ సమీపంలో ఉన్న శిథిల భవనాలను తొలగించి, ఆ స్థలంలో కొత్త హాస్టల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ అంశాలపై స్పందించిన ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డి, సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర, యలగాడ నాగేశ్వరరావు, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానానికి హుండీల లెక్కింపు ద్వారా భారీ ఆదాయం





**శ్రీశైలం మార్చి 21 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం దేవస్థానం 21.03.2026 జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 7,19,58,064-నగదు రాబడిగా లభించింది.-ాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 30 రోజులలో 19.02.2026 నుండి 20.03.2026 వరకు సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 122 గ్రాముల 200 మిల్లీగ్రాముల బంగారు, 6 కేజీల 550 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 624 - యుఎస్ఏ డాలర్లు, 210 -- యు.ఎ.ఇ దిర్హామ్స్, 6 - సౌదీరియాల్స్, 10 -- సింగపూర్ డాలర్లు , 20 -- ఇంగ్లాండు పౌండ్స్ , 14 -- మలేషియా రింగిట్స్ , 25 -- ఆస్ట్రేలియా డాలర్లు, 70 - యూరోలు, 1 -- కువైట్ దినార్, 60 -- కెనడా డాలర్లు, 20 -- న్యూజిలాండ్ డాలర్లు మొదలైనవి ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ హుండీల లెక్కింపును కార్యనిర్వహణాధికారి . యం శ్రీనివాసరావు పర్యవేక్షించారు. అదేవిధంగా ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీమతి జి. లక్ష్మీశ్వరి, యు.సుబ్బలక్ష్మి, జిల్లెల శ్రీదేవి, పలువిభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు హుండీ లెక్కింపు పర్యవేక్షణలో పాల్గొన్నారు. హుండీల లెక్కింపులో సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.

## చిన్నారులతో ముచ్చటిస్తున్న రాజన్న



**ఆత్మకూర్, శ్రీశైలం మార్చి 21 (అఖండ భూమి న్యూస్):** ఆత్మకూర్ పండుగ సందర్భంగా రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి బుడ్డా రాజశేఖర్ రెడ్డి ముఖ్యఆప్తుడు సన్నిహితుడు అయినటువంటి పఠాన్ నాగూర్ ఖాన్ స్వగృహ నికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చిరునవ్వుల తో చిన్నారులతో ముచ్చటించి ఆప్యాయంగా పిల్లలతో పిల్లవాడిగా వారిని ఆనందపరిచి వారి మనసులో బుడ్డా అంటే ఇలా ఉంటాడా అనుకునేలా ఆనంద పరచి బుడ్డా రాజన్న మనస్తత్వం ఇది అందుకే బుడ్డా కుటుంబం అంటే ప్రతి ఒక్కరికి ఎనలేని అభిమానం వారి కుటుంబం పైన అని రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి పఠాన్ నాగూర్ ఖాన్ తెలిపారు

## టిడిపి సీనియర్ నాయకుడు ఎడ్లపల్లి రామారావును పరామర్శించిన ఎమ్మెల్యే యరపతినేని



**మాచవరం మార్చి 21 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం టిడిపి సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ యడ్లపల్లి రామారావును గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు శనివారం పరామర్శించారు. గత కొద్దికాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని తెలుసుకున్న ఎమ్మెల్యే నేరుగా వారి నివాసానికి వెళ్లి ఆయన యోగక్షేమాలను తెలుసుకున్నారు. కార్యకర్తకు నాయకులకు చిన్న కష్టం వచ్చినా వెంటనే స్పందించి నేరుగా ఇంటికి వెళ్లి పరామర్శించే గొప్పతనం ఒక గురజాల ఎమ్మెల్యే కే ఉంది. రామారావును పరామర్శించిన వారిలో టిడిపి మాచవరం మండల కన్వీనర్ బడి గుంచల వెంకటేశ్వర్లు మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొల్లి కృష్ణమూర్తి చిట్టిప్రోలు నరసింహారావు,మాజీ ఎంపీటీసీ డాక్టర్ చల్లపల్లి నరసింహారావు ఎలిశెట్టి నాగేశ్వరరావు యడ్లపల్లి సాంబయ్య పుసులూరి రామయ్య మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ షేక్ అబ్దుల్లా గ్రామ టిడిపి నాయకులు సయ్యద్ అబ్దుల్లా మహమ్మద్ పలు గ్రామాల టిడిపి నాయకులు పిడుగురాళ్ల టిడిపి నాయకులు పాల్గొన్నారు

## మాచవరం మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు

ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ముస్లిం సోదరులు





**మాచవరం మార్చి 21 (అఖండ భూమి న్యూస్):** రంజాన్ పండుగ వేడుక పురస్కరించుకొని మాచవరం మండలంలోని మాచవరం పిన్నెల్లి వేమవరం తురకపాలెం గంగిరెడ్డిపాలెం గ్రామాల్లో ఈ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఆయా గ్రామాల్లోని ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ప్రార్థన నిర్వహించారు అనంతరం ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు పలు మసీదుల్లో పేదలకు అన్నదాన కార్యక్రమాలు నూతన వస్త్రాలు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు అలాగే తెల్లవారుజాము నుండి మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలతో మారుమోగాయి

## రైతులు పట్టాదారు పాసుపుస్తకాల కొరకు ఈ కేవైసీ తప్పనిసరి. తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు





**మాచవరం మార్చి 21 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలోని అన్ని గ్రామాల రైతులు రాజముద్రగలిగిన పట్టాదారు పాసుపుస్తకం కొరకు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని ఆ విధానంలోనే పంపిణీ చేయడం జరుగుతుందని మాచవరం మండల తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు అన్నారు శనివారం మాచవరం మండలం మల్లవోలు మరియు తాడుట్ల గ్రామాల్లో డ్రాఫ్ట్ పట్టాదారు పాసుపుస్తకాల ఈ కేవైసీ విధానంపై రైతులకు అవగాహన కల్పించారు అలాగే ఆదివారం ఉదయం ఎనిమిది గంటల 30 నిమిషాలకు సచివాలయాల నందు గ్రామ రెవెన్యూ అధికారులు మరియు సిబ్బంది సమన్వయంతో ఈ పనులు నిర్వహిస్తారన్నారు అలాగే రైతుల యొక్క ఈకేవైసీ తో పాటు ఫోటోలు తీసి ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందన్నారు అన్ని డ్రాఫ్టు పిపిబిళ్లలో వివరాలను పూర్తిగా పరిశీలించి రైతు యొక్క పేరు, జెండర్ , ఆధార్ సంఖ్య, చిరునామా తదితర అంశాలపై ఉన్న పొరపాట్లను సరి చేయుటకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వీఆర్వోలు రైతులు పాల్గొన్నారు

## అల్లా దయతో గురజాల నియోజకవర్గ ప్రజలందరూ ఆనందంగా ఉండాలి. ఎమ్మెల్యే యరపతినేని

హజ్ యాత్రకు వెళ్లే వారికి లక్ష రూపాయలు





**మాచవరం మార్చి 21 (అఖండ భూమి న్యూస్):** అల్లాదయతో గురజాల నియోజకవర్గం లోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో బాగుండాలని గురజాల ఎమ్మెల్యే ఎరపతినేని శ్రీనివాసరావు అన్నారు రంజాన్ వేడుకలు పురస్కరించుకొని పట్టణంలోని పలు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నెల రోజులుగా ముస్లిం సోదరులు కట్టిన ఉపవాస దీక్షలు ఉండి కురాన్ పటిస్తూ నియమనిష్టలతో ఉపవాస దీక్షలు చేశారన్నారు అలాగే గతంలోగానే హజ్ యాత్రకు వెళ్లే ముస్లింలకు లక్ష రూపాయలు అందజేస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు అలాగే మైనార్టీల సంక్షేమానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని వారికి అన్ని రకాల వసతులను కల్పిస్తున్నామని ఆయన సందర్భంగా అన్నారు అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గురజాల నియోజకవర్గ టిడిపి నాయకులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు

## శ్రీశైలంలోసాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలం మార్చి 21 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్య కళారాధనలో భాగంగా కూచిపూడి కళాక్షేత్రం, పశ్చిమగోదావరి వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమములో శంభో మహాదేవ, ప్రణవకారం, భో...శంభో, శివాష్టకం, శివాష్టకం, నమశ్శివాయతే, శివోహం, అఖిలాండేశ్వరి తదితర గీతాలకు మేఘన, సౌమ్య, ప్రణిత, సహస్ర, శ్రీవల్లి, ప్రణవి తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

అఖండ భూమి

ఆదివారం 22- 03 - 2026

# మర్చిపోకుండా ఉండేందుకు జపనీస్ వాడే మైండ్ ట్రిక్స్ తెలిస్తే షాకవ్వాల్సిందే



తెలివితేటలు, క్రమశిక్షణ వంటి పదాలు చెప్పగానే ముందుగా గుర్తొచ్చేది జపాన్ దేశమే. వీరి ఇంటిలిజెన్స్ ను ఉపయోగించి చేసే తయారు చేసే టెక్నాలజీకి ప్రపంచవ్యాప్తంగా పేరుంది. అయితే, వీరు ఏ విషయాన్నైనా మర్చిపోకుండా ఎలా గుర్తుపెట్టుకుంటారు అనేది అంతుచిక్కని విషయం. అందుకోసం వీరు కొన్ని టెక్నిక్స్ ను ఉపయోగిస్తారట. వీటివల్లే వారు అంత తెలివిగా ఉంటారంటారు. అవేంటో చూద్దాం. మెదడులో సమాచారాన్ని ఎక్కువ కాలం నిలిపి ఉంచేందుకు షిచిడా పద్ధతి ఉపయోగపడుతుంది. ఈ విధానంలో సమాచారాన్ని రంగుల బొమ్మలు లేదా కథల రూపంలో ఊహించుకోవడం జరుగుతుంది. ఉదాహరణకు, ఒక జాబితాను గుర్తుంచుకోవాలంటే, దానిని ఒక సజీవ కథగా మార్చి, మెదడు సృజనాత్మక భాగాన్ని ఉత్తేజపరచడం ద్వారా గుర్తుంపు సులభమవుతుంది. ఈ పద్ధతి జపాన్ విద్యా విధానాల్లో విస్తృతంగా ఉపయోగిస్తుంటారు.ఎన్-బ్యాక్ టెక్నిక్‌ట ఎన్-బ్యాక్ టెక్నిక్ మెదడు గుర్తుంచుకునే సామర్థ్యాన్ని, ఏకాగ్రతను పెంచే మానసిక వ్యాయామం. ఈ పద్ధతిలో ఒక వరుసలోని అంశాలను కొన్ని దశల ముందు నుంచి గుర్తుచేసుకోవాలి. ఉదాహరణకు, రెండు లేదా మూడు అంశాల ముందు ఉన్న వాటిని గుర్తుంచుకోవడం. ఈ విధానం ద్వారా క్రమంగా మెదడు పనితీరు మెరుగుపడి, సమాచారాన్ని త్వరగా గ్రహించే సామర్థ్యం పెరుగుతుంది.

**చంకింగ్ (కాంజీ నేర్చుకునే శైలి)**

సంక్లిష్ట సమాచారాన్ని చిన్న, సులభమైన భాగాలుగా విభజించడం చంకింగ్ పద్ధతి యొక్క ప్రధాన ఉద్దేశం. జపాన్ కాంజీ అక్షరాలను నేర్చుకునే విధానం నుంచి ఈ టెక్నిక్ పుట్టింది. ఉదాహరణకు, ఒక పెద్ద సంఖ్యను గుర్తుంచుకోవాలంటే, దానిని చిన్న సమూహాలుగా విభజించి నేర్చుకోవడం ద్వారా మెదడుకు సులభతరం అవుతుంది. ఈ విధానం సమాచారాన్ని వ్యవస్థీకరించడంలో సహాయపడుతుంది.

**స్పేస్డ్ రిపిటీషన్**

సమాచారాన్ని దీర్ఘకాలం గుర్తుంచుకోవడానికి స్పేస్డ్ రిపిటీషన్ అనేది ఒక శక్తివంతమైన పద్ధతి. ఈ టెక్నిక్‌లో సమాచారాన్ని నిర్దిష్ట వ్యవధులలో (ఉదాహరణకు, 1 రోజు, 3 రోజులు, 7 రోజులు) పునరావృతం చేయడం జరుగుతుంది. భాషా నేర్చుకోవడంలో ఈ పద్ధతి ఎక్కువగా ఉపయోగించబడుతుంది. క్రమం తప్పకుండా పునరావృతం చేయడం వల్ల మెదడు సమాచారాన్ని బలంగా నిలుపుకుంటుంది.

**మైండ్ మ్యాపింగ్ (బుజాన్ శైలి)**

మైండ్ మ్యాపింగ్ అనేది సమాచారాన్ని దృశ్య రూపంలో రూపొందించే పద్ధతి. ఒక కేంద్ర ఆలోచన చుట్టూ సంబంధిత విషయాలను చిత్రం లేదా రేఖాచిత్రం రూపంలో అనుసంధానం చేయడం ద్వారా ఈ టెక్నిక్ పనిచేస్తుంది. ఈ విధానం సమాచారాన్ని వ్యవస్థీకరించడంతో పాటు, దానిని సులభంగా గుర్తుంచుకోవడంలో సహాయపడుతుంది. జపాన్ విద్యార్థులు ఈ పద్ధతిని ఉపయోగిస్తారు.

**పురుసాటో జ్ఞాపక టెక్నిక్**

పురుసాటో టెక్నిక్ సమాచారాన్ని మనసుకు సుపరిచితమైన స్థలాలు లేదా వ్యక్తిగత జ్ఞాపకాలతో అనుసంధానం చేసే పద్ధతి. ఉదాహరణకు, మీ సొంత ఊరిలోని ఒక ప్రదేశంతో సమాచారాన్ని జోడించడం ద్వారా భావోద్వేగ సంబంధాన్ని ఏర్పరచుకోవచ్చు. ఈ భావోద్వేగ అనుబంధం మెదడులో సమాచారాన్ని ఎక్కువ కాలం నిలిపి ఉంచడంలో సహాయపడుతుంది.

# బరువు తగ్గడానికి డైట్ చేస్తున్నాం పొరపాటున కూడా తొద్దు



ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా అధిక బరువు ఊబకాయం సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. దీంతో బరువు తగ్గేందుకు తినే ఆహారం విషయంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. స్పెషల్ డైట్ ని ఫాలో అవుతారు. డైట్ లో పండ్లు తినడం ఆరోగ్యకరమైనదని భావిస్తారు. అయితే అన్ని రకాల పండ్లు బరువు తగ్గడానికి ఉపయోగపడవు. డైటింగ్ చేస్తున్నప్పుడు మీ డైట్‌లో ఏ పండ్లను చేర్చుకోకూడదో ఈ రోజు తెలుసుకుందాం.. బరువు తగ్గడానికి డైటింగ్ ప్రారంభించినప్పుడు మొదట తినే ఆహారంలో ఆరోగ్యకరమైన పదార్థాలను చేర్చుకోవడంపై దృష్టి పెడతారు. అందులో పండ్లను ఆరోగ్యకరమైన ఎంపికగా భావించి ప్రతిరోజూ వాటిని తినడం ప్రారంభిస్తారు. పండ్లలో పోషకాలు సమృద్ధిగా ఉండటమే కాదు శరీరానికి మేలు చేసే ఫైబర్, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. అయితే అన్ని రకాల పండ్లు బరువు తగ్గడానికి సహాయపడవని మీకు తెలుసా? అవును కొన్ని పండ్లలో సహజ చక్కెర , కేలరీలు ఉంటాయి. అవి మీ బరువు తగ్గించే ప్రక్రియకు ఆటంకం కలిగిస్తాయి. తరచుగా ప్రజలు ఆరోగ్యంగా ఉన్నామని భావిస్తూ కొన్ని రకాల పండ్లను తీసుకుంటారు. ఈ రోజు డైటింగ్ చేసేవారు ఏ ఏ పండ్లకు దూరంగా ఉండాలో తెలుసుకుందాం..

అరటిపండ్లు: అరటిపండ్లలో అధిక మొత్తంలో చక్కెర, కేలరీలు ఉంటాయి. ఒక మధ్య తరహా అరటిపండులో దాదాపు 100-120 కేలరీలు, అధిక కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఎవరైనా డైటింగ్ చేస్తుంటే శరీరంలో కేలరీల సమతుల్యతను పాడు చేస్తుంది.

ద్రాక్ష: ఇవి తియ్యగా ఉంటాయి. వీటిలో చాలా సహజ చక్కెర ఉంటుంది. వీటిని ఎక్కువ పరిమాణంలో తింటే బరువు తగ్గడానికి బదులుగా పెరుగుతారు. అలాగే ఇవి త్వరగా జీర్ణమవుతాయి. కనుక మీకు త్వరగా ఆకలి అనిపిస్తుంది. అతిగా తినే అవకాశం ఉంది.

అజర్‌బైజాన్, టర్కీదేశాలను బహిష్కరించాలని భారతీయులు పిలుపు..

పుచ్చకాయ: పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. అంతేకాదు గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా పుచ్చకాయలో ఎక్కువగా ఉంటుంది. దీని అర్థం ఇది త్వరగా చక్కెరగా మారుతుంది. ఇన్సులిన్ స్పైక్‌లకు కారణమవుతుంది. కనుక పుచ్చకాయ బరువు తగ్గడాన్ని అడ్డుకుంటుంది.

మామిడి పండు: సాధారణ డైట్ తీసుకునే వారికి వేసవి పండ్లు తగినవి కావు. మామిడి పండ్లలో చాలా సహజ చక్కెర, కేలరీలు ఉంటాయి. ముఖ్యంగా పండిన మామిడి పండ్లు బరువు తగ్గించే ప్రయాణాన్ని నెమ్మది చేస్తాయి. కనుక వీలైతే, వీటిని డైట్ చేసేవారు దూరం పెట్టండి.

పైనాపిల్: పైనాపిల్‌లో కూడా అధిక మొత్తంలో ఫ్రక్టోజ్ ఉంటుంది. ఎవరైనా బరువు తగ్గడానికి ప్రయత్నిస్తుంటే పరిమిత పరిమాణంలో తినండి. దీనిని భారీ మొత్తంలో తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి.

ఏ పండ్లు తినాలంటే

డైటింగ్ చేస్తున్నప్పుడు అన్ని రకాల పండ్లను మానేయల్సిన అవసరం లేదు. పండ్లను తెలివిగా ఎంచుకుని తినాలి. డైటింగ్ చేస్తున్నప్పుడు ఆపిల్, బొప్పాయి, జామ, బెర్రీలు, నేరేడు పండ్లను తినవచ్చు. వీటిలో కేలరీలు తక్కువగా..ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి బరువు తగ్గడానికి సహాయపడతాయి.

# కంటి దురద ఈ వ్యాధికి ప్రారంభ సంకేతం బీ కేర్ ఫుల్ బ్రదర్



వేసవి, శీతాకాలంలో పొడి గాలితోపాటు దైనందిన జీవనశైలి అలవాట్లు కంటి అసౌకర్యానికి కారణంగా చెప్పవచ్చు. కానీ ఇది కేవలం అలెర్జీల వల్ల మాత్రమే కాదు, అనేక రకాల ఆరోగ్య సమస్యలకు సంకేతం కూడా. దానికి కారణమేమిటో అర్థం చేసుకుని దానికి సరైన చికిత్స చేయడం వల్ల కళ్ళ ఆరోగ్యాన్ని.. ఇటీవలి కాలంలో కళ్ళు దురద సాధారణ సమస్యగా మారింది. వేసవి, శీతాకాలంలో పొడి గాలితోపాటు దైనందిన జీవనశైలి అలవాట్లు కంటి అసౌకర్యానికి కారణంగా చెప్పవచ్చు. కానీ ఇది కేవలం అలెర్జీల వల్ల మాత్రమే కాదు, అనేక రకాల ఆరోగ్య సమస్యలకు సంకేతం కూడా. దానికి కారణమేమిటో అర్థం చేసుకుని దానికి సరైన చికిత్స చేయడం వల్ల కళ్ళ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. కళ్ళు దురదకు కారణమేమిటి? వాటిని నివారించడానికి ఇక్కడ కొన్ని చిట్కాలను నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో తెలుసుకుందాం..

**అలెర్జీ**

దుమ్ము లేదా ఇతర అలెర్జీ కారకాలు కళ్ళలో దురద, ఎరుపు, నీరు కారడానికి కారణమవుతాయి.

**పొడి కళ్ళు**

కళ్ళు తగినంత నీటిని ఉత్పత్తి చేయనప్పుడు లేదా కన్నీళ్లు చాలా త్వరగా పొడి బారినప్పుడు దురదగా మారుతాయి. స్క్రీన్‌ల ముందు ఎక్కువ సమయం గడపడం, ఎయిర్ కండిషనింగ్ ఉపయోగించడం లేదా తక్కువ తేమ ఉన్న వాతావరణంలో ఎక్కువ సమయం గడపడం వల్ల కూడా ఇది సంభవించవచ్చు.

**ఇంటర్ పాఠ్యపుస్తకాలు మారుతున్నాయ్.. కొత్త సిలబస్ ఇదే!**

**కంటి ఇన్ఫెక్షన్**

కండ్లకలక వంటి బాక్టీరియల్ లేదా వైరల్ ఇన్ఫెక్షన్లు దురద, కళ్ళు ఎర్రబడటానికి కారణమవుతాయి.

**కాంటాక్ట్ లెన్సులు**

కాంటాక్ట్ లెన్స్‌లను సరిగ్గా శుభ్రం చేయకపోవడం, ఎక్కువసేపు వాటిని ధరించడం వల్ల కళ్ళు దురద లేదా అసౌకర్యంగా ఉంటాయి.

పర్యావరణ కారకం కాలుష్యం, పొగ లేదా ఇతర రసాయనాలు కళ్ళను చికాకు కలిగిస్తాయి. వేసవి ఎండ వేడి లేదా శీతాకాలపు చల్లని గాలి కళ్ళ చికాకు, దురదకు కారణమవుతాయి.

**మందుల దుష్ప్రభావాలు**

కొన్ని మందులు కళ్ళు ఎండిపోయి దురదకు కారణమవుతాయి. బ్లెఫారిటిస్ (కనురెప్పల వాపు), తామర లేదా థైరాయిడ్ సంబంధిత సమస్యలు కూడా కళ్ళ దురదకు కారణమవుతాయి. కొన్ని సందర్భాల్లో డయాబెటిస్ లేదా ఆటో ఇమ్యూన్ వ్యాధులు కూడా కళ్ళను ప్రభావితం చేస్తాయి. కొన్నిసార్లు వేడి వస్తువులను తిన్న తర్వాత కూడా దురద, కళ్ళు ఎర్రబడటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ సందర్భంలో పుష్కలంగా నీరు తాగడం, టీ- కాఫీ వంటి పానీయాలు తీసుకోకపోవడం మంచిది. సమస్య తీవ్రమైతే వైద్యుడిని తప్పనిసరిగా కలవాలి.

**గమనిక:** ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు

# ఎండిన నిమ్మకాయలను బయటపడేస్తున్నారా ఇకపై పారేయకండి ఇలా వాడితే బోలెడన్ని లాభాలు



నిమ్మకాయలు ఆరోగ్యానికి చాలా మంచివి. కానీ తాజా నిమ్మకాయల కంటే ఎండిన నిమ్మకాయలలో ఎక్కువ పోషకాలు ఉంటాయని మీకు తెలుసా? అవును.. ఎండిన నిమ్మకాయల్లో విటమిన్ సి , ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, ఫైబర్, విటమిన్ బి12 వంటి ముఖ్యమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయట. ఈ పోషకాలు శరీర ఆరోగ్యాన్ని కాపాడుతాయి. అందుకే మీరు ఇంట్లో ఎండిన నిమ్మకాయలను పారేస్తుంటే.. ఈరోజే వాటిని పారేయడం మానేయండి. ఎందుకంటే ఎండిన నిమ్మకాయ ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఎండిన నిమ్మకాయలను బయటపడేస్తున్నారా? ఇకపై పారేయకండి.. ఇలా వాడితే బోలెడన్ని లాభాలు.. ఎండిన నిమ్మకాయలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అజీర్ణం, పేగు సంబంధిత రుగ్మతలు వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఇది మలబద్ధకం లేదా ఇతర జీర్ణ సమస్యలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఎండిన నిమ్మకాయలోని విటమిన్ సి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది వైరస్‌లు, బ్యాక్టీరియా వంటి ఇన్ఫెక్షన్‌ల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. వాతావరణంలోని మార్పులను తట్టుకునే సామర్థ్యాన్ని కూడా అందిస్తుంది. ఎండిన నిమ్మకాయలను తక్కువ మొత్తంలో క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. ఎండిన నిమ్మకాయల్లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఈ అంశాలు మన చర్మానికి మంచివి. కాబట్టి వీటిని క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల చర్మం శుభ్రంగా, ప్రకాశవంతంగా మారుతుంది. చర్మంపై ఉన్న మచ్చలు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. ఎండిన నిమ్మకాయలు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. వీటిలోని పొటాషియం కంటెంట్ రక్తపోటును నియంత్రిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఎండిన నిమ్మకాయలలో ఉండే ఫైబర్ కంటెంట్ శరీరానికి శక్తిని అందించడమే కాకుండా కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. తద్వారా ఆకలి తగ్గుతుంది. అతిగా తినే అలవాటు తగ్గుతుంది. ఎండిన నిమ్మకాయలు సహజ నిర్విషీకరణకారిగా పనిచేస్తాయి. అవి శరీరం నుండి విషాన్ని తొలగించడం ద్వారా శరీరాన్ని శుభ్రపరిచే ప్రక్రియలో సహాయపడతాయి. ఇవి కాలేయ ఆరోగ్యానికి అవసరమైన విటమిన్లు, జీర్ణ రసాయనాలను కూడా అందిస్తాయి.

**దీన్ని ఎలా తినాలి?**

ఎండిన నిమ్మకాయలను నేరుగా తినవచ్చు లేదా చాట్స్‌లో లేదా ఇతర వంటకాలకు జోడించడం ద్వారా తినవచ్చు. వీటిని మీ రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా, మీ ఆరోగ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవచ్చు. ఇంటర్ పాఠ్యపుస్తకాలు మారుతున్నాయ్.. కొత్త సిలబస్ ఇదే!

గమనిక: ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు

# ఆస్తి.అధికారంపై వ్యామోహం తల్లీ, చెల్లెళ్లపై విద్వేషం, ఇదే జగన్ పాలసీ : ప్రత్తిపాటి

ప్రజా ప్రభుత్వంపై దుష్ప్రచారం.. పరంధామునితో రాజకీయ క్రీడలాడుతూ జగన్..వైసీపీనేతలు ఘోరపాపానికి పాల్పడుతున్నారు



**చిలకలూరిపేట మార్చి 21 (అఖండ భూమి న్యూస్):** ఆస్తిపాస్తుల్ని..అధికారాన్ని ప్రేమించాలి. తండ్రి వారసత్వంగా ఇచ్చిన సొమ్ములో వాటాలడిగే తల్లిని, చెల్లిని ద్వేషించాలి. బాబాయ్ హత్యతో లబ్ధిపొందాలి.. ఆయన బిడ్డను మాత్రం సూటిపోటి మాటలతో వేధించాలి. అన్నదే జగన్ పాలసీ. ఈ ప్రాథమిక సిద్ధాంతాలకు కట్టుబడ్డ జగన్ ఐదేళ్లపాటు ప్రజలను, రాష్ట్రాన్ని తాను ఉద్ధరించినట్టు.. ఇప్పుడున్న ప్రజా ప్రభుత్వం అసలేమీ చేయనట్టు నమ్మబలకడం సిగ్గుచేటు. 95 శాతం ప్రజల మద్ధతుతో భారీ విజయంతో అధికారంలోకి వచ్చిన కూటమిప్రభుత్వాన్ని ఆడిపోసుకోవడమే జగన్ పనిగా పెట్టుకున్నాడు. చివరకు తన స్వార్థ, నీతిమాలిన రాజకీయాల కోసం కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరునితో రాజకీయాలు చేసే దుస్థితికి దిగజారాడు. జగన్... వైసీపీనేతలు తమ కుట్ర రాజకీయాలకోసం ఆ పరంధామునితో పరాచకాలాడటం తక్షణమే మానుకోవాలి. లేకుంటే కాలం వారికి విధించే శిక్ష ఊహాకు కూడా అందదు. ముఖ్యమంత్రి చంద్రబాబు సకుటుంబ సపరివారంతో స్వామి సేవలో తరిస్తూ.. భక్తుల యోగక్షేమాలు విచారిస్తుంటే... జగన్ తన క్రిమినల్ ముఠాతో, అవినీతి పరివారంతో వేంకటేశ్వరుని పవిత్రత.. తిరుమల ప్రతిష్ఠపై దుష్ప్రచారానికి తెగబడటం మహాపాతకమే అవుతుంది. కూటమి ప్రభుత్వ అభివృద్ధిని స్వాగతించకుండా... ప్రజలు మెచ్చే సంక్షేమాన్ని హర్షించకుండా, జన్మజన్మలకు సరిపోయేలా జగన్ .. వైసీపీనేతలు ఘోరపాపాలకు ఒడిగడుతున్నారు." అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో ఘనంగా రంజాన్ పండగ వేడుకలు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 21 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లాలోని ఆయా గ్రామాలలో రంజాన్ పండగ సందర్భంగా ముస్లిం సోదరులకు మతసామరస్యానికి ప్రాతికగా ఇతర మతస్తుల సైతం ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఐరేని నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో మతాలకు అతీతంగా రంజాన్ పండగను జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# దోమకొండఘనంగా రంజాన్ పండగ వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 21 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండమండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ సర్పంచ్ ఐరేని నర్సయ్య, పాలకవర్గం సభ్యుల ఆధ్వర్యంలో రంజాన్ పండగ సందర్భంగా ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఐరేని నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో మతాలకు అతీతంగా రంజాన్ పండగను జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్,మాజీ జడ్పిటిసి తిరుమల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి నల్లపు శ్రీనివాస్, అబ్రబోయిన స్వామి, షమ్మీ, వార్డు సభ్యులు పాలకుర్తి శేఖర్ బత్తిని సునీత సిద్ధ రాములు, నాగరపు ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు. దోమకొండ మండల కేంద్రంలో రంజాన్ పండగ సందర్భంగా ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

# నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న : డిసిసి పున్న కైలాష్ నేత...!



**మునుగోడు మార్చి 21 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం, మునుగోడు మండలం సింగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షులు కుంభం చెన్నారెడ్డి కుమార్తె నిశ్చితార్థ వేడుక శనివారం వైభవంగా జరిగింది..ఈ శుభకార్యానికి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు (డిసిసి) పున్న కైలాష్ నేత ముఖ్య అతిథిగా హాజరయ్యారు..వధూవరులకు ఆశీస్సులు : కార్యక్రమానికి విచ్చేసిన పున్న కైలాష్ నేతకు కుంభం చెన్నారెడ్డి కుటుంబ సభ్యులు ఘనస్వాగతం పలికారు..ఈ సందర్భంగా కైలాష్ నేత వధూవరులను ప్రత్యేకంగా అభినందించి, వారికి పుష్పగుచ్ఛం అందించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనసారా ఆశీర్వదించారు..కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ : అనంతరం ఆయన మాట్లాడుతూ..పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసే కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక అని కొనియాడారు..పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా చెన్నారెడ్డి అందిస్తున్న సేవలను అభినందిస్తూ,వారి కుటుంబంలో జరుగుతున్న ఈ శుభకార్యంలో భాగస్వాములు కావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కార్యకర్తల కష్టసుఖాల్లో పార్టీ ఎల్లప్పుడూ తోడుంటుందని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు..ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు,పార్టీ ముఖ్య కార్యకర్తలు మరియు కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# గూగుల్‌లో ఈ 4 సెర్చ్ చేశారో ఇక జైలే.. కాపాడటానికి కోర్టులు కూడా సాయపడవ్




గూగుల్‌లో కొన్ని విషయాలు సెర్చ్ చేయడం తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది. బాంబుల తయారీ పద్ధతులు, చైల్డ్ అడల్ట్ కంటెంట్, పైరేటెడ్ సినిమాలు డౌన్‌లోడ్ చేయడం, హ్యాకింగ్ విధానాలు వంటివి వెతికితే సైబర్ క్రైమ్ అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారు. మీ ఫోన్ మీదే అయినా, గూగుల్ సెర్చ్ హిస్టరీ మీది కాదు. ఈ సెర్చ్‌లు మిమ్మల్ని జైలుకు పంపగలవు. గూగుల్‌లో సెర్చ్ చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని, కొన్ని రకాల సెర్చ్‌లు మిమ్మల్ని నేరుగా జైలుకు పంపగలవని హైకోర్ట్ అడ్వకేట్ హెచ్చరించారు. సైబర్ నేరాల విభాగం నిరంతరం ఆన్‌లైన్ కార్యకలాపాలపై నిఘా ఉంచుతుందని, మీ ఫోన్ మీదే అయినా, గూగుల్ మీదని భావించకూడదని ఆయన స్పష్టం చేశారు. ఇటీవలి కాలంలో సైబర్ నేరాలు గణనీయంగా పెరిగాయని, వ్యక్తిగత స్వేచ్ఛ ముసుగులో చేసే కొన్ని ఆన్‌లైన్ చర్యలు చట్టపరమైన చిక్కులకు దారితీస్తాయని ఆయన వివరించారు.

గూగుల్‌లో సెర్చ్ చేయకూడని నాలుగు ముఖ్యమైన అంశాలను వివరించారు:

1. బాంబుల తయారీ విధానం:

బాంబులను ఎలా తయారు చేయాలి, వాటి కోసం ఏ రసాయనాలను(సల్ఫర్, అల్యూమినియం, అమ్మోనియం నైట్రేట్ వంటివి) వాడాలి, వాటిని ఎలా ప్రయోగించాలి వంటి విషయాలను గూగుల్‌లో సెర్చ్ చేస్తే మీరు వెంటనే పోలీసుల దృష్టిలో పడతారు. మీ మొబైల్ సెర్చ్ హిస్టరీని మీరు డిలీట్ చేసినా, గూగుల్ హిస్టరీలో అది నమోదై ఉంటుంది. ఇలాంటి సెర్చ్‌లు దేశ భద్రతకు ముప్పు కలిగించేవిగా పరిగణిస్తారు. తక్షణ అరెస్టుకు దారితీస్తాయి. బెయిల్ కూడా లభించని నాన్-బెయిలబుల్ వారెంట్లు జారీ అయ్యే అవకాశం ఉంది.

2. చైల్డ్ అశ్లీల చిత్రాలు:

చిన్నపిల్లలకు సంబంధించిన అశ్లీల చిత్రాలు లేదా వీడియోలను సెర్చ్ చేయడం, చూడటం, డౌన్‌లోడ్ చేయడం లేదా ఫార్వార్డ్ చేయడం తీవ్రమైన నేరం. ఇలాంటి కంటెంట్‌ను మీ మొబైల్‌లో చూస్తున్నారని తెలిస్తే, పోలీసులు ఏ స్థితిలో ఉన్నారని చూడకుండా వచ్చి అరెస్ట్ చేస్తారు. పోక్సో(ూజూూ) చట్టం కింద దీనికి కఠినమైన శిక్షలు ఉంటాయి. ఈ నేరం నుంచి మిమ్మల్ని రక్షించడానికి ఏ న్యాయవాది లేదా న్యాయస్థానం సహాయపడలేదని నొక్కి చెప్పారు. కంటెంట్‌ను డౌన్‌లోడ్ చేసి, ఇతరులకు పంపితే నేరం తీవ్రత మరింత పెరుగుతుంది.

3. పైరేటెడ్ సినిమాలు:

థియేటర్లలో విడుదల కాకముందే కొత్త సినిమాలను(హాలీవుడ్, బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్) డౌన్‌లోడ్ చేయడం లేదా వాటి గురించి వెతకడం కూడా చట్టవిరుద్ధం. ఇలాంటి పైరేటెడ్ కంటెంట్‌ను డౌన్‌లోడ్ చేసిన వెంటనే మీరు శిక్షార్హులు అవుతారు. సైబర్ క్రైమ్ అధికారులు మీ సెర్చ్ కార్యకలాపాలను ట్రాక్ చేసి, మీ ఇంటి వద్దకు వచ్చి అరెస్ట్ చేసే అవకాశం ఉంది.

4. హ్యాకింగ్ పద్ధతులు:

ఇతరుల ఫోన్‌లను(కుటుంబ సభ్యులు, సహోద్యోగులు, బాస్) ఎలా హ్యాక్ చేయాలి, వారి డేటాను ఎలా సేకరించాలి, పాస్‌వర్డ్‌లను ఎలా రికవరీ చేయాలి(బ్యాంకింగ్, ఫోన్ పాస్‌వర్డ్‌లు), హ్యాక్ చేసిన ఫోన్‌ల నుంచి అభ్యంతరకరమైన కంటెంట్‌ను ఎలా పంపాలి వంటి విషయాలను సెర్చ్ చేయడం సైబర్ నేరంగా పరిగణిస్తారు. మీ శత్రువుల ఫోన్‌లను హ్యాక్ చేయడానికి పద్ధతులు వెతికినా కూడా ఇది తీవ్రమైన నేరమే.

తల్లిదండ్రులకు సూచన:

తమ పిల్లలు ఫోన్‌లలో ఏమి చూస్తున్నారో పర్యవేక్షించడం తల్లిదండ్రుల బాధ్యత అని గుర్తుచేశారు. పిల్లలు మైనర్లు అయినప్పటికీ, వారు చేసే ఇలాంటి సెర్చ్ కార్యకలాపాలకు చట్టపరమైన పరిణామాలు తప్పవని, వారిని శిక్షల నుంచి తప్పించుకునే అవకాశం లేదని ఆయన స్పష్టం చేశారు. కొన్ని యాప్‌లను ఉపయోగించి పిల్లల ఫోన్ కార్యకలాపాలను నియంత్రించవచ్చని, ఇది చాలా ముఖ్యమని తెలిపారు. మీరు మీ ఫోన్‌లో, ల్యాప్‌టాప్‌లో లేదా ట్యాబ్‌లో ఇలాంటి విషయాలను సెర్చ్ చేస్తే, మీ మెయిల్ ఐడీ, మొబైల్ నంబర్ ఆధారంగా ఎన్ఐఏ సాంకేతిక పరిజ్ఞానంతో తక్షణమే మీ ఇంటి వద్దకు చేరుకుంటారు. దేశానికి ఉపద్రవం కలిగించే పనులు చేస్తున్నారని భావించినప్పుడు, ఇంటరాగేషన్ సమయంలో మిమ్మల్ని రక్షించడానికి ఏ కోర్టులు కూడా సహాయపడలేవని ఆయన హెచ్చరించారు.

# బంగారం, డాలర్ కాదు బాస్.. ఇప్పుడు దీనిదే హవా.. ఎంత పెరిగిందో తెలిస్తే నోరెళ్లబెడతారు..



యుద్ధం ఇరాన్‌లో మొదలైతే.. లాభాలు బిట్‌కాయిన్‌లో కనిపిస్తున్నాయి! అవును.. యుద్ధం వల్ల బంగారం, డాలర్ కంటే బిట్‌కాయిన్ ఎక్కువ రాబడిని ఇస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఒకప్పుడు రిస్క్ అనుకున్న క్రిప్టోకరెన్సీ.. ఇప్పుడు ఆపదలో ఆదుకునే సేఫ్ హెవెన్‌గా మారుతోంది. బిట్‌కాయిన్ రికార్డ్ స్థాయిలో దూసుకుపోవడానికి గల అసలు కారణాలేంటి? అనేది తెలుసుకుందాం.. ఇరాన్ యుద్ధం ప్రపంచ మార్కెట్లను అతలాకుతలం చేస్తోంది. చమురు సరఫరాకు అంతరాయం కలగడంతో స్టాక్ మార్కెట్లు కుప్పకూలుతున్నాయి. అయితే ఈ అనిశ్చితి కాలంలో ఇన్వెస్టర్లు ఎప్పుడూ నమ్మే బంగారం, అమెరికన్ డాలర్ల కంటే బిట్‌కాయిన్ అనూహ్యంగా దూసుకుపోతుండటం ఇప్పుడు ఆర్థిక నిపుణులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఫిబ్రవరి 28న ఇరాన్ వివాదం మొదలైనప్పటి నుండి బిట్‌కాయిన్ విలువ సుమారు 10 శాతం పెరిగి 72,000 వేల మార్కును దాటింది. యుద్ధం కారణంగా చమురు ధరలు పెరుగుతున్నా, స్టాక్ మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడి ఉన్నా.. క్రిప్టో మార్కెట్ మాత్రం బలంగా నిలబడింది. గతంలో ఎన్నడూ బిట్‌కాయిన్‌ను ఒక సురక్షిత ఆస్తిగా పరిగణించనప్పటికీ ప్రస్తుత పరిస్థితులు ఆ అంచనాలను మార్చేస్తున్నాయి.

**బంగారం, డాలర్ల కంటే బిట్‌కాయిన్ ఎందుకు మేలు?**

సాధారణంగా సంక్షోభం వస్తే ఇన్వెస్టర్లు బంగారం వైపు చూస్తారు. కానీ ఈసారి బిట్‌కాయిన్ వైపు మొగ్గు చూపడానికి కొన్ని బలమైన కారణాలు ఉన్నాయి. దీనిపై స్టేబుల్ వ్యవస్థాపకులు అనుజ్ చౌదరి ఆసక్తికరమైన విశ్లేషణ చేశారు. "యుద్ధం సమయంలో బ్యాంకింగ్ వ్యవస్థలు స్తంభించవచ్చు, ప్రభుత్వాలు ఆస్తులను స్వాధీనం చేసుకోవచ్చు. కానీ బిట్‌కాయిన్ అలా కాదు. ఇది సరిహద్దులు లేనిది, తక్షణమే బదిలీ చేయగల సౌలభ్యం దీని అతిపెద్ద బలం" అని అన్నారు. బంగారం లేదా నగదును భౌతికంగా భద్రపరచడం కంటే డిజిటల్ రూపంలో ఉన్న బిట్‌కాయిన్‌ను ఎక్కడి నుండైనా యాక్సెస్ చేయవచ్చు. ఇది రాజకీయ వాతావరణంతో సంబంధం లేకుండా యజమానికి అందుబాటులో ఉంటుంది.

**బంగారం ధర ఎందుకు స్థిరంగా ఉంది?**

చారిత్రాత్మకంగా యుద్ధం సమయంలో పెరగాల్సిన బంగారం ధర ప్రస్తుతం 5,000 -- 5,200 డాలర్ల మధ్యే ఊగిసలాడుతోంది. దీనికి ప్రధాన కారణం అమెరికన్ డాలర్ బలపడటం. డాలర్ పెరిగినప్పుడు ఇతర కరెన్సీ వాడకందారులకు బంగారం ధర భారమవుతుంది. పైగా, చమురు ధరల పెరుగుదల వల్ల ద్రవ్యోల్బణం పెరిగి, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించకపోవచ్చన్న అంచనాలు కూడా బంగారంపై ప్రభావం చూపుతున్నాయి.

**పెరుగుతున్న పెట్టుబడులు**

ఇన్వెస్టోపీడియా నివేదిక ప్రకారం.. ఐషేర్స్ బిట్‌కాయిన్ ట్రస్ట్, ఫిడిలిటీ వైజ్ ఆరిజిన్ వంటి ఫండ్లలోకి 1.1 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదాల సమయంలోనూ క్రిప్టో వాల్యూమ్స్ పెరగడం గమనార్హం. మొత్తానికి మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితులు ఆర్థిక భద్రత అనే భావననే మార్చేస్తున్నాయి.

# కుప్పకూలిన బంగారం ధరలు.. గంటల్లోనే డౌన్.. ఇప్పుడు తులం ఎంత ఉందో చూడండి..











బంగారం ధరలు గంటల్లోనే మారాయి. గంటల వ్యవధిలోనే సీన్ రివర్స్ అయింది. మంగళవారం బంగారం ధరలు పెరగ్గా.. బుధవారం నాటికి డౌన్ అయ్యాయి. పెళ్లిళ్ల సీజన్ క్రమంలో ధరలు తగ్గడంతో కొనుగోలుదారులు ఊరట చెందుతున్నారు. ప్రస్తుతం ఈ తగ్గింపు తర్వాత గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయో చూద్దాం.

బంగారం ధరలు కుప్పకూలాయి. మంగళవారం గోల్డ్ రేట్లు

**1 / 5**

హైదరాబాద్‌లో ప్రస్తుతం 10 గ్రాముల 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ రేటు రూ.1,57,750 వద్ద కొనసాగుతోండగా.. మంగళవారం రూ.1,58,080 వద్ద స్థిరపడింది. నిన్నటితో పోలిస్తే రూ.330 మేర తగ్గింది. ఇక 22 క్యారెట్ల ధర రూ.1,44,600 వద్ద ఉండగా.. నిన్న రూ.1,44,900 వద్ద స్థిరపడింది. నిన్నటితో పోలిస్తే రూ.300 మేర తగ్గింది.

**2 / 5**

విజయవాడ, విశాఖపట్నంలో కూడా పై ధరలే కొనసాగుతున్నాయి. అటు చెన్నైలో బంగారం ధరలు మరింత తగ్గింది. నిన్న 24 క్యారెట్ల ధర రూ.1,59,820 వద్ద ట్రేడవుతుండగా.. ఇవాళ రూ.1,58,950గా కొనసాగుతోంది. ఇవాళ రూ.870 మేర తగ్గింది. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,45,700గా ఉండగా.. నిన్న రూ.1,46,500గా ఉంది.

**3 / 5**

బెంగళూరులో 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,57,750గా ఉండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,44,600 వద్ద ట్రేడవుతోంది. అటు ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం రేటు రూ.1,58,240గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,45,060గా ఉంది.

**4 / 5**

ఇక ఢిల్లీలో కేజీ వెండి ధర రూ.2.65 లక్షలుగా ఉండగా.. మంగళవారం రూ.2.75 లక్షలుగా ఉంది. ఇవాళ ఒక్కసారిగా రూ.10 వేలు తగ్గింది. ఇక హైదరాబాద్‌లో కేజీ సిల్వర్ ధర రూ.2.75 లక్షలుగా ఉంది. నిన్న రూ.2.80 లక్షలుగా ఉంది. నిన్నటితో పోలిస్తే రూ.5 వేల మేర తగ్గింది. ఇక చెన్నైలో కేజీ సిల్వర్ రూ.2.75 లక్షలుగా కొనసాగుతోంది.

# లోన్ కాదు.. ఉద్యోగం పొందాలన్నా సిబిల్ స్కోర్ ఉండాల్సిందే.. లేకపోతే కష్టమే బాసూ









ఈ రోజుల్లో ఆర్థిక కార్యకలాపాలకు సిబిల్ స్కోర్ అనేది ఎంత ముఖ్యమనేది తెలిసిందే. ఏదైనా ఆర్థిక సంస్థ నుంచి రుణం పొందాలంటే క్రెడిట్ స్కోర్ తప్పనిసరి. స్కోర్ తక్కువగా ఉంటే మీకు ఎట్టిపరిస్థితుల్లోనూ లోన్ అందదు. అయితే ఉద్యోగం కావాలన్నా సిబిల్ ఉండాల్సిందే.

మనం ఏదైనా బ్యాంక్ లేదా ఎన్ఎఫ్‌బీసీ సంస్థల నుంచి లోన్ పొందాలంటే సిబిల్ స్కోర్ లేదా క్రెడిట్ స్కోర్ అనేది తప్పనిసరి. మినిమం 750 పాయింట్లకు మించి క్రెడిట్ స్కోర్ అనేది ఉండాలి. అంతకంటే తక్కువ ఉంటే ఏ బ్యాంక్ లోన్ మంజూరు చేయదు. అయితే రుణం పొందటానికే కాదు.. ఉద్యోగం పొందాలన్నా సిబిల్ స్కోర్ ఉండాల్సిందే. అవును.. ఇది అక్షరాలా నిజం.

**1 / 5**

బ్యాంకింగ్ రంగంలో పనిచేయాలనుకునేవారికి సిబిల్ స్కోర్ మెరుగ్గ ఉండాల్సిందే. లేకపోతే మీకు బ్యాంకుల్లో ఉద్యోగం దొరకడం కష్టం. ప్రస్తుతం బ్యాంక్ ఉద్యోగాల్లో సిబిల్ స్కోర్ ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఉద్యోగంలోకి తీసుకునేటప్పుడు సిబిల్ స్కోర్ అనేది చెక్ చేస్తున్నారు. దీంతో మీరు బ్యాంకుల్లో ఉద్యోగం సాంపాదించాలంటే విద్యార్హతలు, అనుభవమే కాదు.. సిబిల్ స్కోర్ ఉండాల్సిందే.

**2 / 5**



బ్యాంకు ఉద్యోగం చేసేవారు తరచూ లక్షల విలువ చేసే లావాదేవీలు చేయాల్సి ఉంటుంది. ఇక కస్టమర్ల రహస్య సమాచారం తెలుసుకోవాల్సి ఉంటుంది. దీంతో ఉద్యోగి అప్పుల్లో ఉంటే పనిపట్ల అంతికభావం ఉండదు. అంతేకాకుండా అప్పుల ఒత్తిడితో అక్రమాలకు పాల్పడే అవకాశం కూడా ఉంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని సంస్థలు ఉద్యోగంలోకి తీసుకోవాలంటే సిబిల్ స్కోర్ పరిశీలిస్న్తు?న్నాయి.

**3 / 5**

డీఫాల్ట్ లోన్లు ఉండటం, క్రెడిట్ కార్డ్ బకాయిలు ఎక్కువగా ఉండటం, రైట్ ఆఫ్ లోన్లు ఎక్కువగా ఉంటే ఉద్యోగం పొందటం కష్టమే. కొత్తగా ఉద్యోగం పొందే సమయంలోనే కాకుండా




ఉద్యోగాల్లో ప్రమోషన్ పొందాలన్నా సిబిల్ స్కోర్ చెక్ చేస్తున్నాయి. దీంతో మీరు బ్యాంక్ ఉద్యోగంలో చేరాలనుకుంటే సిబిల్ స్కోర్‌పై ఫోకస్ పెట్టండి.

**4 / 5**

క్రెడిట్ కార్డు బిల్లులు ఉంటే వాటిని చెల్లించండి. పాత లోన్లు ఉంటే వాటిని క్లియర్ చేసుకోండి. క్రెడిట్ రిపోర్టుల్లో తప్పులు ఉంటే సరిచేసుకోండి. ఈఎంఐలు ఉంటే వాటిని చెల్లించండి. ఈ జాగ్రత్తలు అన్నీ పాటించడం వల్ల మీరు బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగాలు పొందుతారు.

# పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి బిగ్ రిలీఫ్.. కేంద్రం నుంచి త్వరలో కీలక అప్డేట్.. నెలవారీ సొమ్ము పెంపు..!




పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి ఊరటనిచ్చే వార్త బయటకు వచ్చింది. కనీస పెన్షన్ పరిమితి పెంపుకు అడుగులు పడుతున్నాయి. ఉద్యోగులు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్న విషయంపై సానుకూల నిర్ణయం వెలువడింది. ఈపీఎఫ్‌వో కనీస పెన్షన్ పరిమితి పెంచాలని గత కొంతకాలంగా ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ఈపీఎఫ్‌వో ఖాతాదారులకు ఊరట లభించింది. ప్రస్తుతం పీఎఫ్ ఖాతాదారులు కనీస పెన్షన్ రూ.వెయ్యి పొందుతుండగా.. దీనిని పెంచాలనే డిమాండ్లు ఎప్పటినుంచో వినిపిస్తున్నాయి. ఉద్యోగ సంఘాలు ఎప్పటినుంచో దీనిపై ఆందోళనలు చేయడతో పాటు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఇక ఇటీవల సుప్రీంకోర్టులో కూడా దీనిపై విచారణ జరిగింది. ఈ డిమాండ్ల వేళ కేంద్ర ప్రభుత్వం కనీస పెన్షన్ పరిమితిని పెంచుతుందనే వార్తలు వస్తుండగా.. కేంద్రం ఇటీవల పార్లమెంట్‌లో ఆ వార్తలను ఖండించింది. అయితే ఈ క్రమంలో పెన్షన్ పరిమితిపై ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట చెందే వార్త బయటకు వచ్చింది. అదేంటి అనేది చూద్దాం.

**పార్లమెంటరీ ప్యానెల్ సూచన**

ఈపీఎఫ్‌వో చందాదారులకు కనీస పెన్షన్ లిమిట్ పెంచాలని కేంద్ర ప్రభుత్వానికి పార్లమెంటరీ ప్యానెల్ సూచించింది. ఈపీఎస్-1995 కింద పెన్షన్ పరిమితిని పెంచాలని పార్లమెంటరీ ప్యానెల్ సూచనలు చేసింది. లేబర్, టెక్స్‌టైల్స్, స్కిల్ డెవలప్‌మెంట్‌పై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ 5వ రిపోర్ట్ సమర్పించింది. ఈ నివేదికలో ఈపీఎఫ్‌వో సబ్‌స్క్రైబర్లకు కనీస పెన్షన్ పరిమితిని పెంచాలని, ఎప్పటినుంచో ఉన్న డిమాండ్‌ను నెరవేర్చాలని సూచించింది. పెన్షన్ సరిపోవడం లేదని, వాటిని రూ.7,500 పెంచాలని ఇటీవల ఢిల్లీలో ఉద్యోగ, పెన్షన్ సంఘాలు నిరసనలు కూడా చేపట్టాయి. మూడు రోజుల పాటు ఆందోళనలు కొనసాగించారు. ఈ క్రమంలో పార్లమెంటరీ స్థాయి సంఘం స్పందించి కేంద్రానికి సూచనలు సమర్పించింది. ఉద్యోగులు వినతి పత్రాలు, విజ్ఞాపనలు పలుమార్లు ఇచ్చినట్లు గుర్తు చేసింది. ప్రస్తుతం ఖర్చులు పెరగడం, జీవన వ్యయాలు పెరుగుతున్న క్రమంలో పెంచాలని కోరింది.

**లేబర్ కోడ్స్‌పై సానుకూల స్పందన**

ఇక కేంద్రం గత నవంబర్‌లో కొత్తగా తీసుకొచ్చిన లేబర్ కోడ్స్‌ను పార్లమెంటరీ ప్యానెల్ ఆహ్వానించింది. కొత్త లేబర్ కోడ్స్ అమలుపై శాశ్వత కో ఆర్డినేషన్, ఇంటరాక్షన్ బోర్డును ఏర్పాటు చేయాలని సూచించింది. ఇక వర్క్ ప్లేస్‌లో ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు రెగ్యూలర్ ఉద్యోగుల మాదిరిగానే కాంట్రాక్ట్ ఉద్యోగులకు పరిహారం అందించాలని స్పష్టం చేసింది. ఇక సామాజిక భద్రత ప్రయోజనాలను మెరుగుపర్చేందుకు ప్రస్తుతం ఉన్న వేతన పరిమితిని వెంటనే సవరించాలని సూచించింది. కాగా ప్రస్తుతం పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి రిటైర్మెంట్ తర్వాత నెలకు కనీసం రూ.వెయ్యి పెన్షన్ పొందే అవకాశముంది. గత దశాబ్దం పైనుంచి ఇందులో ఎలాంటి మార్పులు లేవు. ప్రస్తుతం ఖర్చులు పెరుగుతుండటంతో పెన్షన్ సొమ్ము సరిపోవడం లేదు. దీంతో పెన్షన్ పరిమితి పెంచడం వల్ల 7 కోట్ల మంది పీఎఫ్ ఖాతాదారులకు లబ్ధి చేకూరుతుంది. మరి కేంద్రం నుంచి ఎలాటి రెస్పాన్స్ వస్తుందో చూడాలి.

# అన్ని హోటళ్లకూ ప్రతీ సోమవారం సెలవు.. రాత్రి 10 వరకే అన్ని బంద్..!




హోటళ్లలో ఎమర్జెన్సీ టైమ్స్. దాదాపు కొవిడ్ నాటి గడ్డు పరిస్థితి. వంటగ్యాస్ సిలిండర్లు దొరక్కపోవడంతో కట్టెల పొయ్యి, బొగ్గుల కుంపట్లను వెలిగించుకోవాల్సిన అగత్యం. ముఖ్యమంత్రి గంటగంటకూ రివ్యూ చేస్తున్నా, మంత్రులతో, సివిల్ సప్లయ్స్ అధికారులతో, గ్యాస్ కంపెనీ డీలర్లతో టచ్‌లో ఉన్నా, ఏపీలో గ్యాస్ సిలిండర్ల సంక్షోభం కొలిక్కి రాలేదు. అందుకే, ప్రభుత్వంతో ఒక ఒప్పందం చేసుకున్నాయి హోటల్ యాజమాన్యాలు. ఏమిటా డీల్...? దాంతో కన్జ్యూమర్లపై పడే ఎఫెక్ట్ ఏంటి? మిడిలీస్ట్ యుద్ధం మన వంటింట్లో మంట బెట్టేసింది. దేశంలో వంట గ్యాస్ సిలిండర్ల కొరత నషాళానికంటేసింది. బ్లాక్‌మార్కెట్‌లో కమర్షియల్ సిలిండర్ ఒక్కోటి నాలుగైదు వేలదాకా పలకడంతో రాష్ట్రవ్యాప్తంగా హోటల్స్ అన్నీ మూతబడే ప్రమాదంలో పడ్డాయి. ఏపీలో ఐతే బచావ్ బచావ్ అంటూ గవర్నమెంట్ కాళ్ల మీద పడ్డాయి హోటల్ మేనేజ్‌మెంట్లు. ఏపీ స్టార్‌హోటల్స్, విజయవాడ హోటల్స్ సంఘాల జేఏసీ నాయకులు సివిల్ సప్లైస్ డైరెక్టర్ నూపుర్ అజయ్‌ని కలిసి వినతిపత్రం సమర్పించారు. కమర్షియల్ సిలిండర్ల కొరతపై దాదాపు 20 నిమిషాల పాటు చర్చించారు. 3 కీలక పాయింట్లపై ఓ నిర్ణయానికొచ్చారు. ప్రతిరోజూ ఉదయం 10 నుంచి రాత్రి 10 వరకు మాత్రమే హోటల్స్ రన్ చేయాలి.. అన్ని హోటళ్లూ సోమవారం సెలవు ప్రకటించాలి.. స్టార్ హోటల్స్‌లో ఐటమ్స్ 45 నుంచి 15కి తగ్గించాలి..! ఇవీ కండిషన్లు. నేడో రేపో జీవో రిలీజౌతుంది. సోమవారం సెలవు విషయంలో మాత్రం సడలింపు జరగొచ్చుట. ఎందుకంటే, రాష్ట్రం మొత్తమ్మీద సోమవారం హోటళ్లు మూసేస్తే కస్టమర్లు ఇబ్బంది పడే ప్రమాదముంది. అదేవిధంగా, హోటళ్లలో ఇకపై ఫుడ్ మెనూ కూడా పూర్తిగా మారిపోతోందా కేంద్ర ప్రభుత్వం చెప్పిన గైడ్‌లైన్స్ ప్రకారం 80 శాతం డొమెస్టిక్ యూజర్స్‌కి మిగతా 20 శాతం మాత్రమే కమర్షియల్ యూజ్‌కి ఇవ్వాలి. కనీసం 50 శాతం ఎల్పీజీ ఐనా కేటాయించాలని వేడుకుంది హోటళ్ల జేఏసీ. కానీ, డిమాండ్‌కి తగ్గ సరఫరా లేక కొరత ఏర్పడింది గనుక.. హోటల్



యాజమాన్యాలు మంకుపట్టు పట్టడం లేదు. కాకపోతే, ఆ 20 శాతం కోటా కూడా పెద్ద హోటళ్లకే వెళుతోందన్నది చిన్న హోటళ్ల గగ్గోలు. అటు, ఎల్పీజీకి ప్రత్యామ్నాయాలు కూడా రెడీ ఔతున్నాయ్. కట్టెలపొయ్యి, బయోగ్యాస్, ఎలక్ట్రికల్ స్టవ్.. కిచెన్ కాన్సెప్ట్‌లే మారిపోతున్నాయి. గ్యాస్ వినియోగం తగ్గించే తందూరీ ఐటమ్స్‌నీ, బొగ్గుల పొయ్యితో చేసే వంటల్ని ఎంకరేజ్ చేస్తోంది ప్రభుత్వం. బిరియానీ లాంటి సౌతిండియన్ ఐటమ్స్‌ని కట్టెల పొయ్యి మీదే వండుకోవాలని ఆదేశాలూ వచ్చేశాయ్. విధి లేక, స్విగ్గి జొమాటోలను కూడా కంట్రోల్ చేసి, వీలైనంతవరకు ఆర్డర్లు తగ్గించుకుంటున్నారు హోటల్ మేనేజ్‌మెంట్లు.

అఖండ భూమి

ఆదివారం 22- 03 - 2026

## 80స్ రీ యూనియన్ 2025.. సరికొత్త థీమ్ తో సందడి చేసిన సెలెబ్రిటీస్!



సౌత్ ఇండస్ట్రీలో 1980లలో కలిసి పనిచేసిన చాలామంది సినీ తారలు ఒక్క దగ్గర చేరి.. గత కొన్ని సంవత్సరాల నుండి రీ యూనియన్ పేరిట సెలబ్రేషన్స్ చేసుకుంటున్నారు. అలా ప్రతి ఏడాది ఈ రీ యూనియన్ సెలబ్రేషన్స్ గ్రాండ్ గా నిర్వహించుకుంటున్నారు ఈ సినీ తారలు.. ఇందులో భాగంగా గత ఏడాది జరగాల్సిన 80 రీ యూనియన్ సెలబ్రేషన్స్ ఈ ఏడాదికి వాయిదా పడ్డాయి.దానికి కారణం గత ఏడాది చెన్నైలో వరదలు రావడం వల్ల ఈ రీ యూనియన్ ని వాయిదా వేసుకున్నారు. నవతరం హీరోలో కొత్త ఉత్సాహం



నింపిన దిల్ రాజు పార్టీ దాంతో ఈ ఏడాది ఈ రీ యూనియన్ వేడుకల్ని అక్టోబర్ 4న చెన్నైలో గ్రాండ్ గా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో దాదాపు 31 మంది 1980లో ప్రేక్షకులని తమ నటనతో ఆకట్టుకున్న సెలబ్రిటీలు హాజరయ్యారు. అయితే ఇప్పటికే వీరంతా కలిసి సెలబ్రేట్ చేసుకున్న ఫోటోలు,వీడియోలు నెట్టింట చక్కర్లు కొడుతున్న సంగతి మనకు తెలిసిందే. అలాగే ఈ రీ యూనియన్ లో పాల్గొన్న చాలా మంది సెలబ్రిటీలు తమ సోషల్ మీడియా ఖాతా ద్వారా ఈ ఫోటోలను అభిమానులతో పంచుకున్నారు. ఇందులో భాగంగా తాజాగా రమ్యకృష్ణ తన కోస్టార్స్ తో దిగిన ఫోటోలను నెట్టింట్లో షేర్ చేసింది. ఇందులో అందరూ కలిసి దిగిన గ్రూప్ ఫోటో తో పాటు నటుడు ప్రభు తో క్లోజ్ గా దిగిన ఫోటోని, చిరంజీవితో దిగిన ఫోటోని తన సహ నటీమణులతో దిగిన ఫోటోలు కూడా షేర్ చేసుకుంది. రాజాసాబ్ టీమ్ యూరప్ పయనం.. ప్రస్తుతం రమ్యకృష్ణ షేర్ చేసిన ఈ ఫోటోస్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారాయి. ఇప్పటికే చిరంజీవి, వెంకటేష్ లు కూడా ఈ ఫోటోలను తమ సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసి తమ అనుభవాలను పంచుకున్నారు. అలా చిరంజీవి తన ఇంస్టాగ్రామ్ ఖాతాలో ఈ ఫోటోని షేర్ చేసి ఎన్నిసార్లు రీ యూనియన్ ఏర్పాటు చేసుకున్నా కూడా అది మొదటి సారే అన్నట్లుగా ఉంది. ఎంతో హ్యాపీగా ఈవెంట్ జరిగింది అని పోస్ట్ పెట్టారు. ఇందులో పాల్గొన్న చాలా మంది సెలబ్రిటీలు కూడా ఈ ఫోటోస్ ని షేర్ చేశారు. ముఖ్యంగా ఈ సెలబ్రిటీ లందరూ చిరుత థీమ్ ని ఎంచుకొని చిరుత ప్రింట్ తో ఉన్న డ్రెస్సులని ధరించారు. భారతదేశంలో అత్యంత ధనికుడైన దర్శకనిర్మాత? ఇక ఈ ఈవెంట్ లో వెంకటేష్, చిరంజీవి,జయసుధ, నరేష్,నదియా, జయరాం, జాకీ ష్రాఫ్, రాధా, సుమలత, రమ్యకృష్ణ, రేవతి,మీనా, కుష్బూ,శరత్ కుమార్, ప్రభు,భానుచందర్, సుహాసిని, రహ్మాన్, గీత వంటి సెలబ్రిటీలు హాజరయ్యారు. ఈ రీ యూనియన్ లో తాము కలిసి పనిచేసిన సమయంలో ఉన్న జ్ఞాపకాలను నెమరు వేసుకోవడమే కాకుండా ఇప్పుడు తమ సినీ కెరియర్ ఎలా ఉంది.. కుటుంబ యోగక్షేమాలు ఇలా ఎన్నో విషయాలు మాట్లాడుకున్నారు. ఈ ఈవెంట్ కోసం చిరంజీవి, వెంకటేష్ కలిసి ప్రత్యేక విమానంలో చెన్నై చేరుకున్న సంగతి మనకు తెలిసిందే.

## హమ్మయ్య.. మా ఇంటి బంగారం రాబోతోంది.. షూటింగ్ అప్పుడే!



అయితే అలాంటి సమంత తాజాగా తన కొత్త సినిమా గురించి ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఇవ్వడంతో సమంత అభిమానుల్లో సరికొత్త ఆశలు రేకెత్తాయి. అందాల నటి సమంత ఒకప్పుడు వరుస సినిమాలతో ఎంత బిజీ షెడ్యూల్ మెయింటైన్ చేసేదో చెప్పనక్కర్లేదు. ఒకే నెలలో రెండు మూడు సినిమా షూటింగ్లు కూడా చేసేది.అలాంటిది ఇప్పుడు ఆమె చేతిలో అసలు ఒక్క సినిమా కూడా ఉండడం లేదు. సంవత్సరానికో రెండు సంవత్సరాలకో ఏదో ఒక సినిమాతో అలా పలకరించి ఇలా వెళ్ళిపోతోందే తప్ప అభిమానులు ఆశించినంతగా ఆమె పర్ఫామెన్స్ ఉండడం లేదు. ముఖ్యంగా తన పర్సనల్ లైఫ్ ప్రభావం ప్రొఫెషనల్ కెరియర్ పై పడుతోంది. అయితే అలాంటి సమంత తాజాగా తన కొత్త సినిమా గురించి ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఇవ్వడంతో సమంత అభిమానుల్లో సరికొత్త ఆశలు రేకెత్తాయి. మరి ఇంతకీ సమంతకి సంబంధించిన ఆ కొత్త సినిమా అప్డేట్ ఏంటి అనేది చూస్తే.. 80స్ రీ యూనియన్ 2025.. సరికొత్త థీమ్ తో సందడి చేసిన సెలెబ్రిటీస్! చాలా మంది సెలబ్రిటీలు తమ అభిమానులతో కలిసి అప్పుడప్పుడు సోషల్ మీడియా చిట్ చాట్ లో పాల్గొంటూ ఉంటారు. అలా పాల్గొన్న సమయంలో ఎంతోమంది అభిమానులు తమ అభిమాన హీరోయిన్ కి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలు అడిగి తెలుసుకుంటారు. ప్రొఫెషనల్ , పర్సనల్ ఇలా తమకు డౌట్ ఉన్న ప్రతి విషయంలో ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టుకుంటారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఇంస్టాగ్రామ్ చిట్ చాట్ లో పాల్గొన్న సమంత తన అభిమానులకి ఓ గుడ్ న్యూస్ చెప్పింది. అదేంటంటే.. మీ కొత్త సినిమాకు సంబంధించిన అప్డేట్ ఎప్పుడు ఇస్తున్నారు? అని ఓ నెటిజన్ అడగగా.. దానికి అదిరిపోయే ఆన్సర్ ఇచ్చింది. తన నెక్స్ట్ టాలీవుడ్ ఫిల్మ్ షూటింగ్ ఈ నెలలోనే ప్రారంభం కాబోతుంది అంటూ ఇంట్రెస్టింగ్ ఆన్సర్ ఇచ్చింది. నవతరం హీరోలో కొత్త ఉత్సాహం నింపిన దిల్ రాజు పార్టీ ఈ ఆన్సర్ విన్న ఫ్యాన్స్ ఆనందోత్సాహంలో మునిగిపోయారు. ఎందుకంటే సమంత తన సొంత బ్యానర్లో 'మా ఇంటి బంగారం' అనే సినిమాని ప్రకటించింది. కానీ ఇప్పటివరకు ఈ సినిమాకి సంబంధించి ఎలాంటి అప్డేట్ కూడా రాలేదు. అయితే తాజాగా ఈ సినిమాకి సంబంధించి అప్డేట్స్ స్వయంగా సమంతనే ఇవ్వడంతో ఆమె అభిమానులు ఫుల్ హ్యాపీగా ఫీల్ అవుతున్నారు. సమంత మా ఇంటి బంగారం సినిమా విషయానికి వస్తే.. సమంత సొంత బ్యానర్ అయినటువంటి ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ లో ఈ సినిమా తెరకెక్కుతోంది. రాజాసాబ్ టీమ్ యూరప్ పయనం.. ఈ మూవీకి నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తోంది. యాక్షన్ థ్రిల్లర్ జానర్ లో రాబోతున్న ఈ సినిమాలో సమంతకి సంబంధించిన ఓ పోస్టర్ కూడా ఆ మధ్యకాలంలో విడుదలైంది. అందులో సమంత తుపాకీని పట్టుకొని రక్తం చిమ్మిన ఫేస్ తో భయంకరమైన లుక్ లో పోస్టర్ రివీల్ చేశారు. సమంత చివరిగా తాను నిర్మాతగా చేసిన తొలి చిత్రం శుభం మూవీ లో గెస్ట్ రోల్ పోషించింది. మరోవైపు బాలీవుడ్ లో రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో రక్త బ్రహ్మాండ్ అనే వెబ్ సిరీస్ లో నటిస్తోంది.



నవతరం హీరోలో కొత్త ఉత్సాహం నింపిన దిల్ రాజు పార్టీ

సక్సెస్ చుట్టూ పాజిటివిటీ ఉంటుంది. ఫెయిల్యూర్ చుట్టూ నెగెటివిటీ ఉంటుంది. వరుస సక్సెస్ లతో తన చుట్టూ పాజిటివ్ వైబ్ని క్రియేట్ చేయడంలో సఫలమయ్యాడు తేజ సజ్జా. ఈ యువకథానాయకుడు ఇప్పుడు టాలీవుడ్ ఫిల్మీ కుటుంబాల నుంచి వచ్చిన హీరోలకు సైతం సాధ్యం కాని స్టార్ డమ్ని తన ఖాతాలో వేసుకుంటున్నాడు. హనుమాన్ పాన్ ఇండియాలో విజయం సాధించిన తర్వాత మిరాయ్ అంతకుమించి విజయం సాధించడం అతడి స్థాయిని మరింత పెంచింది. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పీపుల్స్ మీడియా సంస్థ ప్రతిష్ఠాత్మకంగా నిర్మించింది. 80స్ రీ యూనియన్ 2025.. సరికొత్త థీమ్ తో సందడి చేసిన సెలెబ్రిటీస్! మిరాయ్ సాధించిన విజయానికి నివాళిగా, తెలంగాణ ఎఫ్.డి.సి. ఛైర్మన్, అగ్ర నిర్మాత దిల్ రాజు ఆ ఆనందాన్ని చిత్ర బృందం ఆస్వాధించేలా అద్భుతమైన పార్టీని ఇచ్చారు. ఈ సినిమాకి పని చేసిన నటీనటులు, సిబ్బందిలో ఇది ఆనందం నింపింది. ముఖ్యంగా యువహీరో తేజ సజ్జాకు ఇలాంటి ప్రోత్సాహకం బిగ్ బూస్ట్ గా పని చేస్తుందనడంలో సందేహం లేదు. ఇటీవలి కాలంలో విడుదలైన హిందీ సూపర్ స్టార్ల సినిమాలు 100కోట్లు వసూలు చేసేందుకు నానా హైరానా పడుతున్నాయి. అక్షయ్ కుమార్ నటించిన జాలీ ఎల్.ఎల్.బి 2 ఇటీవల విడుదలై, కేవలం 120కోట్లు వసూలు చేసి చివరికి చతికిలబడింది. అక్షయ్, అర్షద్ లాంటి దిగ్గజ హీరోలు నటించినా ఉపయోగం లేకుండా పోయింది. అలాంటిది తేజ సజ్జా లాంటి అప్ కమ్ హీరో తన రెండో మూడో సినిమాకే ఏకంగా 150కోట్ల క్లబ్ లో అడుగుపెట్టాడు. హనుమాన్ తర్వాత మిరాయ్ చిత్రంతో అతడు బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా విజయాల్ని తన ఖాతాలో వేసుకున్నాడు. హిందీ బెల్ట్ లో చాలా చోట్ల జాలీ ఎల్.ఎల్.బి వైదొలిగినా మిరాయ్ ఆడుతోంది. ఇప్పుడు యువహీరో చుట్టూ పాజిటివ్ వైబ్స్ పరిశ్రమ అగ్ర నిర్మాతల్లో ఉత్సాహం పెంచుతోంది. రాజాసాబ్ టీమ్ యూరప్ పయనం.. అమెరికా నుంచి 26 కోట్లు: తాజా సమాచారం మేరకు.. మిరాయ్ ఉత్తర అమెరికాలో 3 మిలియన్ డాలర్లను వసూలు చేసింది. అమెరికా ఓవర్సీస్ లో ఒక కొత్తతరం హీరోకి మిలియన్ డాలర్ క్లబ్ అనేది అసాధారణమైనది. 3 మిలియన్ డాలర్లు అంటే దాదాపు 26కోట్లు. వాస్తవంగా గణిస్తే, ఇది ప్రముఖ ఫిల్మీ ఫ్యామిలీ నుంచి వచ్చిన ఒక హీరో పదేళ్ల కెరీర్ లో సాధించలేని ఉత్తమ విదేశీ వసూల్ గా రికార్డులకెక్కింది. మిరాయ్ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 150 కోట్ల గ్రాస్ను దాటింది. తేజ సజ్జా చాలా మంది దిగ్గజ హీరోలకు ధీటుగా తెలుగు చిత్రసీమలో రాణిస్తున్నాడు. అతడి ఫేట్ ఇప్పుడు పాన్ ఇండియా లెవల్లో రాసి పెట్టి ఉంది. ప్రస్తుతం అగ్ర దర్శకనిర్మాతల కళ్లన్నీ తేజ సజ్జాపైనే ఉన్నాయి. ఒక యంగ్ రైజింగ్ స్టార్ ని వెన్నంటి నిలిచి ప్రోత్సహించాలనే మన నిర్మాతల సదుద్దేశం మెచ్చదగినది.

## మళ్లీ హిమాలయాలకు సూపర్ స్టార్!



సూపర్ స్టార్ రజినీకాంత్ ఏడు పదుల వయసులో కూడా వరుసగా యాక్షన్ చిత్రాలు చేస్తూ ప్రేక్షకులను అబ్బురపరుస్తున్నారు. ముఖ్యంగా యంగ్ హీరోలు కూడా చేయలేని సాహసాలను.. ఆయన ఈ వయసులో చేస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు కూడా.. ఇదిలా ఉండగా చివరిగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు.. ఆగస్టు 14వ తేదీన విడుదలైన ఈ సినిమా ఖచ్చితంగా రూ.1000 కోట్ల క్లబ్లో చేరుతుందని.. కోలీవుడ్ సినీ పరిశ్రమకు మంచి పేరు తీసుకొస్తుందని అందరూ ఆశాభావం వ్యక్తం చేశారు. కానీ కథ బలం లేకపోవడం వల్లే సినిమా మొదటి షోతోనే మిక్స్ టాక్ సొంతం చేసుకుని బోల్తా కొట్టింది. దీంతో



ఇటు చిత్ర బృందంతో పాటు అటు కోలీవుడ్ కూడా నిరాశ వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. 80స్ రీ యూనియన్ 2025.. సరికొత్త థీమ్ తో సందడి చేసిన సెలెబ్రిటీస్! ఇదిలా ఉండగా ప్రస్తుతం ఈయన ప్రముఖ డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్ డైరెక్షన్లో ' జైలర్ 2' సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతుండగా.. ఇప్పుడు ఈ షూటింగ్ కి కాస్త బ్రేక్ పడింది.. కారణం రజినీకాంత్.. మరొకసారి హిమాలయాల్లో దర్శనమిచ్చారు. ప్రస్తుతం అందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో సూపర్ స్టార్ మళ్లీ హిమాలయాలకు వెళ్లడం వెనుక అసలు కారణం ఏంటి? అంటూ ఆరా తీయడం మొదలుపెట్టారు. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం. నవతరం హీరోలో కొత్త ఉత్సాహం నింపిన దిల్ రాజు పార్టీ సాధారణంగా సూపర్ స్టార్ రజినీకాంత్ ఆధ్యాత్మిక అనుభూతి, మానసిక ప్రశాంతత పొందడానికి తరచూ హిమాలయాలకు వెళ్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయన మరొకసారి హిమాలయాలకు బయలుదేరారు. రిషికేశ్ ఆశ్రయంలో బసచేస్తూ బద్రీనాథ్, మహావతార్ బాబాజీ గుహ వంటి పవిత్ర స్థలాలను సందర్శించారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటోలు , వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో మళ్లీ సూపర్ స్టార్ హిమాలయాలకు వెళ్లారా అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. రాజాసాబ్ టీమ్ యూరప్ పయనం. రజినీకాంత్ హిమాలయాలకు వెళ్లడంపై స్పందిస్తూ.." ప్రతి సంవత్సరం ఇక్కడికి వస్తే నాకు ఒక కొత్త అనుభవం కలుగుతుంది. ఈసారి కూడా ఆ కొత్త ఆధ్యాత్మిక అనుభూతిని పొందడానికి ఎదురు చూస్తున్నాను. ప్రపంచం అంతటికీ ఆధ్యాత్మికత అవసరం. అది మనిషికి తృప్తిని, ప్రశాంతతను ఇస్తుంది. భగవంతుడి మీద విశ్వాసమే జీవితంలో సమతుల్యతను సాధిస్తుంది" అంటూ రజినీకాంత్ కామెంట్లు చేశారు. ఇదిలా ఉండగా ఇటీవల అబుదాబీ పర్యటనకు వెళ్లిన రజినీకాంత్.. పర్యటనను ముగించుకొని భారత్ కి చేరుకున్నారు. ఆ మరుసటిరోజే హిమాలయాలకు బయలుదేరారు. ఇందులో భాగంగానే ఇలా పలు ప్రదేశాలను సందర్శిస్తూ ఆధ్యాత్మికత వైపు అడుగులు వేస్తూ ప్రశాంతతను పొందే ప్రయత్నం చేస్తున్నారు రజినీకాంత్. హిమాలయాల నుంచి తిరిగి వచ్చిన తర్వాత జైలర్ 2 సినిమా షూటింగ్లో పాల్గొనబోతున్నారు. ఇందులో మోహన్ లాల్ , శివరాజ్ కుమార్, జాకీ ష్రాఫ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ పై కళానిధి మారన్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు.

## అతనో అబద్ధాలకోరు.. బండ్లగణేష్ ట్వీట్ ఎవరికోసం?



బండ్ల గణేష్.. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ భక్తుడిగా తనను తాను ఎప్పుడూ చెప్పుకునే ఈయన.. గత కొంతకాలంగా తన దేవుడికి కొన్ని దుష్టశక్తులు తనను దూరం చేస్తున్నాయి అంటూ పరోక్షంగా సోషల్ మీడియాలో ట్వీట్లు పెడుతున్న విషయం తెలిసిందే. ..అంతేకాదు అటు సినిమా ఫంక్షన్లలో కూడా కొంతమంది వ్యక్తులను ఉద్దేశిస్తూ ఆయన చేసే కామెంట్లు ఆయనను వార్తల్లో నిలిచేలా చేస్తూ వుంటాయి. ఈ క్రమంలోనే ఇటీవల మౌళి హీరోగా వచ్చిన 'లిటిల్ హార్ట్స్' సక్సెస్ మీట్ లో కూడా ఏకంగా అల్లు అరవింద్ ముందే.." మహర్జాతకుడు.. కష్టపడకుండానే జేబులోకి డబ్బులు వస్తాయి" అంటూ సంచలన కామెంట్లు చేసి వార్తల్లో నిలిచారు. ఇప్పుడు ఆయన ఎటువంటి ఇన్ డైరెక్ట్ హింట్ ఇవ్వకుండా.. ఎవరికోసం ట్వీట్ పెట్టారో తెలియకుండా.. చేసిన ఒక ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారడమే కాకుండా పలు అనుమానాలకు దారి తీస్తోంది. 80స్ రీ యూనియన్ 2025.. సరికొత్త థీమ్ తో సందడి చేసిన సెలెబ్రిటీస్! నిత్యం కాంట్రవర్సీ డైలాగ్స్ తో వార్తల్లో నిలిచే బండ్ల గణేష్ తాజాగా మరో సంచలన ట్వీట్ చేశారు.. ఆయన తన ఎక్స్ అధికారిక ఖాతా ద్వారా.." అతను గతం, వర్తమానం, భవిష్యత్తు గురించి ఎప్పుడూ అబద్ధాలు చెబుతాడు. అతను తన గురించి కూడా అబద్ధాలు చెబుతాడు. అతను తన నేపథ్యం గురించి కూడా అబద్ధాలు చెబుతాడు. అతను తన విద్య గురించి అబద్ధాలు చెబుతాడు. అతను తన విజయాల గురించి అబద్ధాలు చెబుతాడు. అతను తన వైఫల్యాల గురించి అబద్ధాలు చెబుతాడు. నవతరం హీరోలో కొత్త ఉత్సాహం నింపిన దిల్ రాజు పార్టీ అబద్ధం చెబుతున్నాడని పట్టుబడినప్పుడు, అబద్ధం గురించి కూడా అబద్ధం చెబుతాడు.. అబద్ధాలకు సాక్ష్యం ఉన్నప్పుడు, ఇతరులే అబద్ధం చెప్పారు అని చెబుతాడు. తర్వాత కొత్త అబద్ధాలకు వెళ్తాడు".. అంటూ బండ్ల గణేష్ చేసిన ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. అసలు బండ్ల గణేష్ ఈ ట్వీట్ ఎవరికోసం చేశాడు? ఎవరిని ఉద్దేశించి చేశాడు? అంటూ అభిమానులు కూడా గందరగోళానికి గురవుతున్నారు. ఏది ఏమైనా బండ్ల గణేష్ చేసిన ఈ ట్వీట్ మాత్రం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతోంది. రాజాసాబ్ టీమ్ యూరప్ పయనం. బండ్ల గణేష్ కెరియర్ విషయానికి వస్తే.. నటుడిగా కెరియర్ ను మొదలుపెట్టిన ఈయన కమెడియన్ గా పలు చిత్రాలలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అలా సూర్యవంశం, సుస్వాగతం, నువ్వు నాకు నచ్చావ్, సరిలేరు నీకెవ్వరు, ఆంధ్రావాలా, మల్లీశ్వరి, సాంబయ్య, భరత సింహారెడ్డి వంటి చిత్రాలలో సహాయ పాత్రలు పోషించారు. అటు నిర్మాతగా.. ఆంజనేయులు, తీన్మార్, గబ్బర్ సింగ్, బాద్ షా , ఇద్దరమ్మాయిలతో వంటి పలు సినిమాలను నిర్మించాడు. అంతేకాదు ఇటీవల ' దేగల బాబ్జి' సినిమాతో హీరోగా కూడా అవతారం ఎత్తారు బండ్ల గణేష్. ఇప్పుడు సోషల్ మీడియాలో కాంట్రవర్సీ కామెంట్లతో వార్తల్లో నిలుస్తున్నారు.

## మోహన్ లాల్ వద్దనుకుని మంచి పనే చేశారా?



ఎలాంటి పాత్రలోనైనా, ఏ విధమైన సన్నివేశంలోనైనా ఆయన ఇట్టే ఇమిడిపోయి, ఆ పాత్రకు ఎంత కావాలో సరిగ్గా తూకం వేసినట్టు నటించడంలో ఆయన దిట్ట మలయాళ నటుడు మోహన్ లాల్ కు కంప్లీట్ యాక్టర్ అనే పేరు ఊరికే రాలేదు. ఎలాంటి పాత్రలోనైనా, ఏ విధమైన సన్నివేశంలోనైనా ఆయన ఇట్టే ఇమిడిపోయి, ఆ పాత్రకు ఎంత కావాలో సరిగ్గా తూకం వేసినట్టు నటించడంలో ఆయన దిట్ట. కంప్లీట్ యాక్టర్ అనేది మోహన్ లాల్ ఎన్నో ఏళ్లు కష్టపడి తెచ్చుకున్న ట్యాగ్ లైన్. అందుకే దాన్ని చాలా జాగ్రత్తగా కాపాడుకుంటూ వస్తున్నారాయన. వరుస సక్సెస్లతో మోహన్ లాల్ వచ్చే ప్రతీ అవకాశాన్నీ ఎంతో క్షుణ్ణంగా పరిశీలించి, ఒకటికి పది సార్లు ఈ సినిమా చేయొచ్చా అని ఆలోచించి, అప్పటికీ ఓకే అనుకుంటేనే ఆ సినిమాను ఓకే చేస్తున్నారు తప్పించి ఏది పడితే అది చేయడం లేదు. అందులో భాగంగానే మోహన్ లాల్ ఇప్పుడో బయోపిక్ ఆఫర్ ను రిజెక్ట్ చేశారని తెలుస్తోంది. ఆల్రెడీ ఈ ఇయర్ లో ఎంపురాన్, తుదరమ్, హృదయపూర్వం లాంటి సినిమాలతో మోహన్ లాల్ బాక్సాఫీస్ వద్ద మంచి సక్సెస్ ను అందుకున్నారు. 80స్ రీ యూనియన్ 2025.. సరికొత్త థీమ్ తో సందడి చేసిన సెలెబ్రిటీస్! టిజె జ్ఞానవేల్ తో సినిమా అని వార్తలు ఎంపురాన్, తుదరమ్ సినిమాలతో ఇండస్ట్రీ హిట్ ను అందుకోవడంతో పాటూ స్థానికంగా అత్యధిక కలెక్షన్లను సాధించారు. అయితే కొన్నాళ్ల కిందట మోహన్ లాల్, ప్రముఖ డైరెక్టర్ టిజె జ్ఞానవేల్ దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్నారని, ఆ సినిమా ఓ రియల్ లైఫ్ వ్యక్తి జీవిత కథ ఆధారంగా తెరకెక్కనుందని, ఆ మూవీలో మోహన్ లాల్ లీడ్ రోల్ చేయనున్నారని వార్తలొచ్చాయి. బయోపిక్ ను రిజెక్ట్ చేసిన మోహన్ లాల్ నవతరం హీరోలో కొత్త ఉత్సాహం నింపిన దిల్ రాజు పార్టీ శరవణ భవన్ ఫౌండర్ రాజగోపాల్ జీవిత కథపై జ్ఞానవేల్ సినిమా చేస్తున్నారని, అందులో మోహన్ లాల్ నటిస్తున్నారని, ఆ సినిమాకు దోస కింగ్ అనే టైటిల్ ను అనుకుంటున్నారని వార్తలు రాగా, మోహన్ లాల్ ఇప్పుడా ప్రాజెక్టును రిజెక్ట్ చేశారని తెలుస్తోంది. రాజగోపాల్ జీవిత కథ అంత ఆషామాషీది కాదు. ఆయన జీవితంలో ఎన్నో మలుపులున్నాయి. పైగా హత్య ఆరోపణలపై జీవిత ఖైదు విధించబడిన వ్యక్తి ఆయన. ఈ ప్రాజెక్టు గురించి జ్ఞానవేల్, మోహన్ లాల్ కు చెప్పగా, ఇద్దరి మధ్య కొన్ని చర్చల తర్వాత మోహన్ లాల్ ఆ బయోపిక్ ను రిజెక్ట్ చేశారని సమాచారం. అయితే జ్ఞానవేల్ ఇప్పుడదే కథతో సత్యరాజ్ ను సంప్రదించారని కోలీవుడ్ మీడియా వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి. కాగా మోహన్ లాల్ ఆ సినిమా వద్దనుకుని మంచి పనే చేశారని అతని అభిమానులు అభిప్రాయపడుతున్నారు.

## రిషబ్ శెట్టి టాలీవుడ్ హీరో ఎవరు?



కన్నడ నటుడు కం డైరెక్టర్ రిషబ్ శెట్టి కాంతార చాప్టర్ 1 విజయంతో మరోసారి సంచలనమయ్యాడు. కన్నడ నటుడు కం డైరెక్టర్ రిషబ్ శెట్టి కాంతార చాప్టర్ 1 విజయంతో మరోసారి సంచలనమయ్యాడు. డైరెక్టర్ గా..నటుడిగా మరోసారి వసూళ్లతో బాక్సాఫీస్ ని షేక్ చేస్తున్నాడు. తెలుగు ప్రేక్షకులు సినిమాకు బ్రహ్మరథం పడుతున్నారు. దీంతో రిషబ్ శెట్టి కెరీర్ పరంగా వెనక్కి తిరిగి చూడాల్సిన పనిలేదు. స్టార్ లీగ్ లో చేరినట్లే. ఇప్పటికే నటుడిగా, దర్శకుడిగా బిజీగా ఉన్నాడు. తెలుగులో ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తెరక్కుతున్న జై హనమాన్ లో నటిస్తున్నాడు. ఇది గాక బాలీవుడ్ లోనూ ఎంటర్ అవుతున్నాడు. ఇలా రిషబ్ శెట్టి కెరీర్ మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిపోతుంది. 80స్ రీ యూనియన్ 2025.. సరికొత్త థీమ్ తో సందడి చేసిన సెలెబ్రిటీస్! ఇదంతా సరే రిషబ్ శెట్టి తెలుగు హీరోను డైరెక్ట్ చేయాల్సి వస్తే ముందుగా ఏ హీరోతో ఛాన్స్ తీసుకుంటాడు? అన్న చర్చ అప్పుడే ఫిలిం సర్కిల్స్ లో మొదలైంది. రిషబ్ ట్యాలెంట్ చూసి ఏ హీరో అయినా డేట్లు ఇస్తాడు. అందులో ఎలాంటి డౌట్ లేదు. చరణ్, బన్నీ, ప్రభాస్, ఎన్టీఆర్, మహేష్ ఇలా స్టార్ హీరోలంతా రిషబ్ సరైన స్టోరీతో అప్రోచ్ అయితే ఇనిస్టెంట్ గా డేట్లు ఇచ్చే అవకాశం లేకపోలేదు. కానీ వాళ్లందరి కంటే ఎన్టీఆర్ తో రిషబ్ శెట్టి సినిమాకు ఛాన్సెస్ ఎక్కువగా ఉన్నాయి. నవతరం హీరోలో కొత్త ఉత్సాహం నింపిన దిల్ రాజు పార్టీ ఇద్దరు మంచి స్నేహితులు. వాళ్లు ఎంత క్లోజ్ అన్నది ఇటీవలే బయట పడింది. తారక్ తల్లి, భార్య, పిల్లలతో కర్ణాటకవెళ్లిన నేపథ్యంలో రిషబ్ శెట్టి దంపతులు ఇచ్చిన ఆతిథ్యం గురించి తారక్ రివీల్ చేసిన సంగతి తెలిసిందే. ప్రఖ్యాత దేవాలయ దర్శనం సౌకర్యవంతంగా జరిగిందంటే దానికి కారణం రిషబ్ అంటూ తారక్ ఎంతో సంతోషంగా చెప్పుకొచ్చారు. రిషబ్ శెట్టి-తారక్ తల్లి ఒకే ప్రాంతానికి చెందిన వారు కావడం విశేషం.ఈ నేపథ్యంలో తారక్ అనే స్నేహితుడిని రిషబ్ శెట్టి వెండి తెరపై ఎలా చూపించాలి అనుకుంటున్నాడో? ఇప్పటికే తనకు ఓ ఐడియా ఉండే ఉంటుంది. రాజాసాబ్ టీమ్ యూరప్ పయనం.. %ూఎజవతీఅంవఎవత్% తారక్ పాన్ ఇండియా స్టార్ కాబట్టి రిషబ్ తన రైటింగ్ కం డైరెక్షన్ మాయాజాలంతో నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్లగలడు. అందులో రిషబ్ కూడా నటుడిగా జాయిన్ అయితే ఆ ప్రాజెక్ట్ ఏకంగా పెద్ద మల్టీస్టారరే అవుతుంది. భవిష్యత్ లో ఈ కాంబినేషన్ కు చాలా వరకూ ఆస్కారం ఉంది. ఆసినిమాలో ఇద్దరు కలిసి నటించొచ్చు లేదా? తారక్ హీరోగా రిషబ్ దర్శకత్వంలో సినిమా ఉండొచ్చు. తారక్ అభిమానులంతా ఈ విషయాన్ని ఎలాంటి సందేహాలు లేకుండా దర్జాగా రాసి పెట్టుకోవొచ్చు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559